ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 9-07-2026 పేజీలు : 16


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధి పెవిలియన్ కలిసిన గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేష్ స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి.




## ఓ ప్రైవేట్ పాఠశాల పుస్తకాల కొనుగోలు విధానంపై సందేహాలు...?

**ఒకే బుక్ స్టాల్ నుంచే పుస్తకాలు, విద్యా సామగ్రి కొనుగోలు చేయాలని సూచిస్తున్నారనే ప్రచారం.**

**- తల్లిదండ్రుల ఎంపిక హక్కుపై ప్రశ్నలు**

టేకులపల్లి జూలై 08(విజన్ ఆంధ్ర) : విద్య అనేది సేవ. విద్యాసంస్థలు విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని పనిచేయాలి. అందుకే పాఠశాలల నిర్వహణలో పారదర్శకత, నిబంధనల అమలు, తల్లిదండ్రుల పట్ల బాధ్యత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. ఈ నేపథ్యంలో టేకులపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఒక అంశం

4 పేజీలో...



## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి
# నివాళులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ లోని నివాసంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.

డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరి గుండెల్లో ఉంటాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు.

ఆయన నిరుపేదలకు అందించిన సేవలు, చూపిన సంక్షేమ బాట ఎప్పటికీ చిరస్మరణీయమని సీఎం కొనియాడారు.

## బోర్డు లేక గందరగోళంలో ప్రభుత్వ కార్యాలయం



6 పేజీలో...

## చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

- పచ్చదనంతోనే గ్రామాలలో కాలుష్య నివారణ
- వెంకమ్మగూడా గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్
- వెంకమ్మగూడాలో భారీగా మొక్కలను నాటించినా సర్పంచ్

2 పేజీలో...



## ప్రిన్సిపాల్‌పై దాడి
అధ్యాపకుల నిరసన

3 పేజీలో...

## లచ్చయ్య దొర కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



16 పేజీలో...

### నాగర్ కర్నూల్ జిల్లాలో
# దారుణ ఘటన



- విద్యార్థిపై ప్రిన్సిపాల్ లైంగిక దాడి యత్నం
- కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ప్రిన్సిపల్ పై కంప్లైంట్ ఇచ్చిన బాధిత విద్యార్థి
- తక్షణమే పీజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రోడ్డు ఎక్కిన విద్యార్థులు

కొల్లాపూర్ జూలై 8 : (విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన కొందరు గురువులే విద్యార్థులతో తమ కామ కోర్కెలను తీర్చుకోవడానికి విద్యార్థుల తో వికృత చేష్టలు చేస్తూ అసంఘిక కార్యక్రమాలకు దిగుతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోతున్నారు. కేసుల పాలు అవుతున్నారు.

8 పేజీలో...

# జనహృదయనేతకు నివాళి



కారేపల్లి,జూలై 8 (విజన్ ఆంధ్ర) : పేదల పెన్నిధి,అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన నాయకుడు,రైతు బాంధవుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైయస్ఆర్ అని కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి,ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు,సంతోష్,మల్లేష్ యాదవ్,సాగర్, తోగర శ్రీను,రావుల వెంకటేష్,ఎర్నాగి సంపత్, సుధాకర్,శ్రీకాంత్,అక్కుల యశ్వంత్,రవి, సోమందుల వెంకటేశ్వర్లు,సాంబ,గుండెబోయిన వినోద్,మేకల స్వరూప,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ నియామకం

**- అభినందనలు తెలిపిన నందిగామ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్, ఉపసర్పంచులు**

నందిగామ: జులై 08 (విజన్ ఆంధ్ర న్యూస్) : రంగారెడ్డి జిల్లా ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా నందిగామ మండల అప్పారెడ్డిగూడా గ్రామానికి చెందిన చినంతరగారి ప్రభాకర్ ఎన్నికైయ్యారు. రంగారెడ్డి జిల్లా ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ ను నియమిస్తూ రాష్ట్ర ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు కార్తీక్ బోట్ల మంగళవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో విశ్వాసంతో తనకు జిల్లా ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు రాష్ట్ర,జిల్లాసంఘం, మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచుల హక్కుల సాధన కోసం,గ్రామాల ప్రగతి కోసం పారదర్శకతతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా పరంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు,తన ఎన్నికకు సహకరించి ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నందిగామ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్,ఇతర ఉపసర్పంచులు చినంతరగారి ప్రభాకర్ కు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు ప్రకాష్ గౌడ్, నందిగామ మండల ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు ఆవుల మంద శివశంకర్,ప్రధాన కార్యదర్శి సారా వెంకటేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు జంగ మల్లేష్ తదితరులున్నారు.

# చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

**- పచ్చదనంతోనే గ్రామాలలో కాలుష్య నివారణ**

**- వెంకమ్మగూడా గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్**

**- వెంకమ్మగూడాలో భారీగా మొక్కలను నాటించినా సర్పంచ్**



నందిగామ:జులై 08(విజన్ ఆంధ్ర న్యూస్) : చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని,పచ్చదనంతోనే గ్రామాలలో కాలుష్య నివారణను అరికట్టవచ్చని,చెట్ల పెంపకంతోనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని వెంకమ్మగూడా గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని మరింత పచ్చదనంతో,పరిశుభ్రతతో తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్ గొల్లపల్లి అశోక్ భారీగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డే యాదగిరి,వార్డుసభ్యులు తీగపూర్ సునీత, రాజు, గొర్లపల్లి సప్ప,విజయ్, మాజీ వార్డుసభ్యులు వడ్డే శ్రీను, కుమ్మరి దేవప్ప, గ్రామ పెద్దలు రాజయ్య,గణేష్, గోపాల్, వెంకటేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,ఉప్పు సిద్ధు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

**- మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు**

కారేపల్లి, జూలై 8(విజన్ ఆంధ్ర) : రైతు ఆశీర్వాద సభ జనసమీకరణలో భాగంగా కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం తోటకూరి రాంబాబు అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సీనియర్ నాయకులు తలారి చంద్ర ప్రకాష్ లు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఖమ్మంలో శుక్రవారం జరగబోయేరైతు ఆశీర్వాద సభకు హాజరుకానున్నారని,మండలం నుండి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,మాజీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,సర్పంచ్ మేదరి టోనీ,వాంకుడోత్ హనుమంతు,సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,యాకూబ్ అలీ,షఫీ,మజీద్ పాషా,తాజుద్దీన్,రమేష్,ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఝరి (బి) గ్రామంలో ఓటరు సర్వేను పరిశీలించిన తహశీల్దార్



తానూర్ :జూలై 08:విజన్ ఆంధ్ర. తానూర్ మండలంలోని ఝరి (బి) గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు సర్వేను బుధవారం తహశీల్దార్ మహేంద్రనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మండలంలోని ఝరి (బి) గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు సర్వేను బుధవారం తహశీల్దార్ మహేంద్రనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ప్రతి ఒక్కరూ సర్వేకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకుని ఓటరు సర్వేను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి రజిత, బూత్ స్థాయి అధికారి మైనాబాయి, కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధి గైక్వాడ్ సాయినాథ్ ఝరి తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వానం

**జూలై 11న నిర్వహించే కట్టమైసమ్మ, బంగారు మైసమ్మ, గంగమ్మ దేవతల ప్రతిష్ఠా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానం**



జీడిమెట్ల, జూలై 8 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల గ్రామంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ, శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ, శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని నిర్వాహకులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని దేవతల ఆశీర్వాదాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన కొలన్ హన్మంత్ రెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్యక్రమంలో పాల్గొనేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో 132వ డివిజన్ మాజీ అధ్యక్షుడు బెకు శ్రీనివాస్, విలేజ్ ఫిషరీస్ చైర్మన్ మైపాల్ రెడ్డి, బాలప్ప, చిల్మారి మల్లేష్, మద్దూరి వీరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

## ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ

మల్యాల, జూలై 08 (విజన్ ఆంధ్ర): మల్యాల కేంద్రములోని సోనియమ్మ గుడి వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మండల సర్పంచులు మిట్టి శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, మరారి సత్తయ్య, ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, ఉప సర్పంచ్ కందరి ముత్యంరెడ్డి, దూస వెంకన్న, తాళ్ల హరినాథ్, ప్రసాద్, మురళి, కోరే గంగయ్య, బివి రమణ, ఇతచెట్టు అంజయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభించిన సదుల నగర్ సర్పంచ్ లక్ష్మి క్రిష్ణ



హత్నూర జులై 08(విజన్ ఆంధ్ర (హత్నూర ) మండల్ పరిధిలోని సాదుల్ నగర్ గ్రామంలో 5వ వార్డు లోని పోచమ్మ గుడి నుండి రాంబమ్మ చెట్టు వరకు,అలాగే హనుమాన్ టెంపుల్ నుండి రాంబాబు చెట్టు వరకు సిసి రోడ్ పనులను దాదాపు తొమ్మిది లక్షల రూపాయలతో (చీ=జు+టా) జజ రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ ఉప సర్పంచ్ పల్లవి ప్రసాద్ మాట్లడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చొరవతో నర్సాపూర్ నియోజకవర్గం గ్రామాల అభివృద్ధికి వారు ఎంతో తోడ్పడుతున్నారని తెల్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విక్రాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ వడ్ల గణేష్,చెక్కల రమ్య. అనిల్,అమృత వెంకటేష్,వాణి శ్రీకాంత్ గౌడ్,మాజీ వార్డ్ అంజయ్య,పెంటయ్య గ్రామస్తులు శ్యామ్,సంతోష్ గౌడ్,ప్రభు,ప్రసాద్ వెంకటేశం ఆంజనేయులు, యాదయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారత మాజీ ఎన్నికల కమిషనర్ లింగ్డో కు సర్ ఫారంలు అందజేసిన శంకర్‌పల్లి తహసిల్దార్ సురేందర్



శంకర్‌పల్లి; జూలై 08 (విజన్ ఆంధ్ర): భారత మాజీ ఎన్నికల కమిషనర్ లింగ్డో కు బుధవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రగతి రిసార్ట్స్ లోని ఆయన నివాసంలో తహశీల్దార్ సురేందర్ సర్ ఫారంలు అందజేశారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చురుకుగా సాగుతున్నదని చెప్పారు. కార్యక్రమంలో బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై దృష్టి సారించాలి



కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 08, (విజన్ ఆంధ్ర): అనవసర విషయాలు ప్రక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యేగా, ప్రజా ప్రతినిధిగా ఏ అధికారినైనా కలిసే హక్కు నాకు ఉందని అన్నారు. నా నియోజకవర్గ సమస్యలు తెలపడం ఎమ్మెల్యేగా నా హక్కు అని తెలిపారు. నాకు రూల్స్ తెలుసని నేను ఎక్కడా అతిక్రమించలేదని అన్నారు. బిజినెస్ రూల్స్, రాజ్యాంగం ప్రకారం క్యాబినెట్ ర్యాంక్ లో ఉన్నవారు మాత్రమే సమీక్ష చేస్తారని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమీక్షలో పాల్గొంటారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిపై వారి కార్యాలయానికి వెళ్లి దేవాదాయ శాఖ కమిషనర్ ని కలిసానని అన్నారు. ఆలయాల అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్లతో కలిసి పలు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నేను తప్పు చేయనప్పుడు ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. నా అధికారాలు, పరిమితులు ఏంటో నాకు తెలుసని కొందరు అవగాహనా లోపంతో మాట్లాడుతున్నారని తెలిపారు. అభివృద్ధి గురించి ఆలోచించని వారు ప్రజల మధ్యలో ఉండని వారు కాంట్రావర్సీలు సృష్టించి వార్తల్లో ఉండాలని చూస్తారని అన్నారు. ఉమ్మడి జిల్లాను పట్టించుకునే వారే లేకుండా అయ్యారని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేవాదుల పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ఎవరిదని అన్నారు. ఎంజీఎం ఆసుపత్రికి సూపరిండెంట్ లేదు, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయాలి దాన్ని పట్టించుకునే వారే లేరని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ టెండర్లు పూర్తి చేయించి పనులు ప్రారంభించడానికి చొరవ తీసుకోవాల్సింది ఎవరని అన్నారు.

# ప్రిన్సిపాల్‌పై దాడి: అధ్యాపకుల నిరసన

బైంసా :జులై 08:విజన్ ఆంధ్ర :బైంసా లోని గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్యపై విద్యార్థి దాడికి పాల్పడిన ఘటనను ఖండిస్తూ అధ్యాపకులు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పట్టణంలోని గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్యపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం అధ్యాపకులు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బహిరంగ విశ్వవిద్యాలయం పరీక్షల సందర్భంగా మంగళవారం సాయంత్రం పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఒక విద్యార్థి కాపీ కొడుతున్నట్లు గుర్తించి జవాబు పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి జవాబు పత్రాన్ని బలవంతంగా లాక్కొని చించి వేసి ప్రిన్సిపాల్‌పై భౌతిక దాడికి పాల్పడినట్లు అధ్యాపకులు తెలిపారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఇన్విజిలేటర్లు, సిబ్బందిని తోసివేసి గోడ దూకి పరారైనట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కళాశాల అధ్యాపకులు, కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నాగేష్, ప్రధాన కార్యదర్శి మనోజ్ తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తున్న అధికారులపై ఇలాంటి దాడులు విద్యా వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల సిబ్బంది విధులు నిర్విఘ్నంగా నిర్వహించేలా ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు

# రాంబాబు మృతి పార్టీకి తీరని లోటు

మందమర్రి, జూలై 8 (విజన్ ఆంధ్ర): ఐ.ఎన్.టి.యూ.సీ సీనియర్ నేత తేజావత్ రాంబాబు మృతి కాంగ్రెస్ పార్టీకి,కార్మిక వర్గానికి తీరని లోటని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. కార్మిక హక్కుల కోసం,సమస్యల పరిష్కారం కొరకు రాంబాబు కృషి చేసినట్లు చెప్పారు. బుధవారం ఆయన పార్థీవదేహానికి నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ఘనంగా రాజన్న జయంతి వేడుకలు

- ప్రజల గుండెల్లో చెరగని ముద్ర....
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు



కారేపల్లి,జులై 8(విజన్ ఆంధ్ర) : ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని సింగరేణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు అన్నారు.బుధవారం సింగరేణి మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఆయన 77వ జయంతిని పురస్కరించుకొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి చంద్రప్రకాష్, మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబులు మాట్లాడుతూ.. చెరగని చిరునవ్వుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వాడ వాడల ఒక పండగలా జరపడం హర్షణీయమని అన్నారు.ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు వాటి ద్వారా ప్రతి కుటుంబం ఏదో ఒక రూపంలో లబ్ది పొందారని అన్నారు.ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్, వైయస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు.ప్రభుత్వాలు మారిన నేటికీ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారంటే,ఆయనకు ప్రజలపై ఉన్న అభిమానం ముందు చూపు దొరణి ఏ పాటితో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,మాజీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,పెద్ద బోయిన ఉమాశంకర్, సర్పంచులు మేదరి ప్రతాప్ (టోనీ),బానోత్ హీరాలాల్,వాంకుడోత్ హనుమంతు,సీనియర్ నాయకులు సురేందర్ మనియార్,విష్ణువర్ధన్ రెడ్డి, భీముడు,వాంకుడోత్ గాంధీ,నాగులు నాయక్,షఫీ,మజీద్ పాషా,అనీఫ్, తాజుద్దీన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ ప్రైవేట్ పాఠశాల పుస్తకాల కొనుగోలు విధానంపై సందేహాలు... ?

**ఒకే బుక్ స్టాల్ నుంచే పుస్తకాలు, విద్యా సామగ్రి కొనుగోలు చేయాలని సూచిస్తున్నారనే ప్రచారం.**

**- తల్లిదండ్రుల ఎంపిక హక్కుపై ప్రశ్నలు**

టేకులపల్లి జూలై 08(విజన్ ఆంధ్ర) : విద్య అనేది సేవ. విద్యాసంస్థలు విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని పనిచేయాలి. అందుకే పాఠశాలల నిర్వహణలో పారదర్శకత, నిబంధనల అమలు, తల్లిదండ్రుల పట్ల బాధ్యత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. ఈ నేపథ్యంలో టేకులపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఒక అంశం ప్రజల్లో చర్చకు దారితీసింది. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని ఒక నిర్దిష్ట బుక్ స్టాల్ నుంచే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారం నిజమా, కాదా అనే విషయంపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందుబాటులో లేదు. దీంతో తల్లిదండ్రుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థికి అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని ఎక్కడ కొనుగోలు చేయాలనేది పూర్తిగా తల్లిదండ్రుల నిర్ణయమేనా? పాఠశాలలు ఒక దుకాణాన్ని సూచించవచ్చా? సూచించడం, తప్పనిసరి చేయడం రెండూ ఒకటేనా? వంటి ప్రశ్నలకు స్పష్టత రావాలని వారు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వాస్తవాల కంటే అపోహలే వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుంది. అందుకే ప్రజల్లో వినిపిస్తున్న చర్చలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు పరిశీలించి, వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయడం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత కలిగిన టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై స్పందిస్తే, ప్రజల్లో ఉన్న అనుమానాలకు తెరపడటంతో పాటు విద్యాశాఖపై విశ్వాసం మరింత బలపడుతుందని స్థానికులు భావిస్తున్నారు. ఒకవేళ ప్రచారం నిరాధారమైతే దానిపై స్పష్టత ఇవ్వాలి. ఏవైనా లోపాలు ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే ప్రజలు కోరుతున్నది.

ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్నలు..?

పాఠశాలలు ఒక నిర్దిష్ట బుక్ స్టాల్‌ను మాత్రమే సూచిస్తున్నాయా..?

తల్లిదండ్రులకు స్వేచ్ఛగా కొనుగోలు చేసే అవకాశం ఉందా..?

ఈ అంశంపై విద్యాశాఖ ఎప్పుడైనా సమీక్ష నిర్వహించిందా..?

ప్రజల్లో వినిపిస్తున్న సందేహాలకు అధికారిక వివరణ ఎప్పుడు వస్తుంది..?

# వైఎస్సార్ ఆశయాలు చిరస్మరణీయం

**పేదలు, రైతుల సంక్షేమానికి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమన్న మాజీ ఎమ్మెల్యే**

**ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 సేవలు వంటి పథకాలతో ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడని ప్రశంస**

కుత్బుల్లాపూర్, జూలై 8 (విజన్ ఆంధ్ర): మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్‌నగర్ చౌరస్తాలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 ఉచిత అంబులెన్స్ సేవలు వంటి సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.

వైఎస్సార్ ప్రజాసేవ, సంక్షేమ పాలన, పేదల పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

**-నర్సారెడ్డి భూపతిరెడ్డి**

**-ప్రగతినగర్‌లో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**- సేవా భావం, సంక్షేమ పాలనను స్మరించిన కాంగ్రెస్ నాయకులు**



కుత్బుల్లాపూర్, జూలై 8 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతినగర్ డివిజన్ (276)లో వైఎస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ, దివంగత వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ పాలన సాగిందని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మదిలో చెరగని ముద్ర వేసాయని, ప్రజాసేవకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఏ.వి. రెడ్డి, వీరబాబు గౌడ్, డా. మద్ది నారాయణ రెడ్డి, బండ్ల విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, పర్వతిని ఆంజనేయ వర్మ, బత్తుల చిరంజీవి, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సయ్యద్ రఫత్, దాసరి మహేష్, మేడ శ్రీను, సురేందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజామాబాదు ఎం. పీ. కి కృతజ్ఞతలు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ర్. సి) జులై 08:– నిజామాబాదు జిల్లాలో రైల్వేశాఖ ఆధ్వర్యంలో జానకంపేట్ వద్ద నిర్మించిన రైల్వే గూడ్స్ షెడ్ నిర్మాణానికి కారకులైన నిజామాబాదు పార్లమెంట్ సభ్యులకు ఆర్మూర్ రైల్వే పాసెంజర్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ దక్షిణాసియా మైత్రి సదస్సు చైర్మన్ వి సత్య గౌడ్ సెక్రెటరీ బిఆర్ నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండే నుంచి ఇతర రాష్ట్రాల నుంచిజాతికే అంకితం చేస్తున్నారని వారు వివరించారు. ఇది ఇలా ఉండగా నిజామాబాదు రైల్వే స్టేషన్ లో విపరీతమైన ట్రాఫిక్ కారణంగా నిజామా బాద్ నగరంలో రైల్వే స్టేషన్?లో మూడు రైల్వేట్రాక్?లను ప్రయాణికుల రాకపోకలకు కేటాయించారు. నాలుగో ట్రాక్? సైతం ఉండగా దాని మీదుగా గూడ్స్ రైళ్ల ద్వారా సరుకుల రవాణా జరుగుతూ ఉండేది. అయితే స్టేషన్?లో ఈ రవాణా కారణంగా నిత్యం వందలాది లారీలు వస్తూ పోతుండడంతో చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఇబ్బందిగా మారింది. విపరీత మైన వాయు కాలుష్యం కూడా ఏర్పడింది. అలాగే రైల్వే ప్రయాణి కులకు సైతం ఇబ్బందిగా మారడంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఎంపీ అర్వింద్? సమస్యను విన్నవించగ జానకం పెట్ లో ట్రాక్?ను ఏర్పాటు చేసిన అధికారులు గూడ్స్ లోడింగ్ అన్?లోడింగ్? అక్కడి నుంచే నిర్వ హించనున్నారు. దీంతో నిజామాబాద్ రైల్వే స్టేషన్లో గూడ్స్ రవాణా రాకపోకలు త్వరలోనే నిలిచిపోను న్నాయి. నేటి నుండే జానకం పెట్ నుంచి ఇతర రాష్ట్రాలకు యూరియా, బియ్యం ఇతర వస్తువులు లోడింగ్ అన్?లోడింగ్? అంతా జానకంపేట గూడ్స్ షెడ్ నుంచే జరగనున్నాయని పైగా రైల్వే సమయాల్లో తేడాలు లేకుండా రైళ్ల రాకపోకలు సాగించే అవకాశం ఉందని సత్య గౌడ్, నర్సింగ్ రావు వివరించారు.

యం. పీ. కృషి తోనే ఓవర్ బ్రిడ్జిలు

నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు అరవింద్ కృషి తోనే ఆర్మూర్ మామిడి పల్లి, అడవి మామిడి పల్లి అలాగే మాధవ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిలు పూర్తి జరిగాయాని వి సత్య గౌడ్, బి.ఆర్ నర్సింగరావు ఏం. పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్మూర్ నుండి న్యూ ఢిల్లీ, తిరుపతి కి రైళ్లు

ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఆర్మూర్ రైల్వే స్టేషన్ కేంద్ర బిందువు అని ఆర్మూర్ నుండి న్యూ ఢిల్లీ తిరుపతి కి రైళ్లు వేయాలని ఆర్మూర్ రైల్వే పాసెంజర్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ దక్షిణాసియా మైత్రి సదస్సు చైర్మన్ వి సత్య గౌడ్ సెక్రెటరీ బిఆర్ నర్సింగరావు ఏం. పీ. అరవిందు కు విజ్ఞప్తి చేసారు. ఆర్మూర్ నుండి న్యూ ఢిల్లీ తిరుపతి కి రైల్లు వేయడంతో ఉత్తర తెలంగాణ ప్రయాణికులు నిజామాబాదు నుండి వయా సికింద్రాబాద్ వయా ఖాజీపేట్ ద్వారా వెళ్లాల్సి వస్తుండటం తో సుమారు 12 గంటల ప్రయాణం తో పాటు ఒక రోజు మొత్తం వృధా అవుతుందని, ఆర్మూర్ నుండి న్యూ ఢిల్లీ మరియు తిరుపతికి రైళ్ళ సౌకర్యం ఉంటె నేరుగా ఆర్మూర్ కరీంనగర్ ఖాజీ పెట్ మార్గానికి కేవలం 6 గంటల్లో చేరుకొని రోజు ప్రయాణంలో ప్రయాణికులకు లాభం చేకూరుతుందని వారు ఏం. పీ. అరవింద్ కు విజ్ఞప్తి చేసారు.

# వైయస్సార్‌కు ఘన నివాళులు

## బెల్లంపల్లిలో 77వ జయంతి వేడుకలు



బెల్లంపల్లి జులై 8 విజన్ ఆంధ్ర :దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమానికి చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్, కన్నూరి వెంకటేష్, కాశీపాక రాజారత్నం, దెబ్బతి రమేష్, అంకం రవి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిది..

**- ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్**

కుకునూరుపల్లి, జులై 08,విజన్ ఆంధ్ర : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు కోల సద్గుణ రవీందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు వారు సిఎం సహాయనిధి కింద మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన పద్మ భవితకు 35500రూపాయలు, మహమ్మద్ గులాం మొయినొద్దీన్ కు 22000రూపాయల చెక్కులను వారు అందజేశారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్మనీ విద్యా అనుభవాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తాం

**- ప్రిన్సిపల్ డా. సి.కాంచనలత**



చేవెళ్ల, జులై 08 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విజన్ – 2030 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోనే ఆదర్శ ఉన్నత విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ విద్యా విధానాలను అమలు చేస్తామని ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అన్నారు. బుధవారం జర్మనీ – స్విట్జర్లాండ్ విద్యా పర్యటన పూర్తి చేసి రావడంతో పాటు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) ద్వారా అకడమిక్ లెవల్ – 14 ప్రొఫెసర్‌గా గుర్తింపు పొందిన సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ… ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలతతో పాటు అకడమిక్ లెవల్––14 ప్రొఫెసర్లుగా గుర్తింపు పొందిన డా. ఎం. రమేష్‌బాబు, డా. ఎం.ఎ. మాలిక్‌ల విద్యా, పరిశోధనా సేవలను కొనియాడారు. అనంతరం అధ్యాపకులు, వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించగా, కళాశాల అభివృద్ధికి విశిష్ట సేవలందించిన సీనియర్ ప్రముఖులు గోపాలాచారి, బాల్‌రెడ్డిలను జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం డా. సి. కాంచనలత మాట్లాడుతూ… జర్మనీ, స్విట్జర్లాండ్‌లో అధ్యయనం చేసిన పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ, విద్యాసంస్థల అనుసంధాన విధానాలను అమలు చేసి విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. డా. ఎం. రమేష్‌బాబు, గోపాలచారి, బాల్‌రెడ్డి మాట్లాడుతూ… నాణ్యమైన ఉన్నత విద్య, కళాశాల సమగ్రాభివృద్ధికి తమ సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనే కాంగ్రెస్ లక్ష్యం: కొలన్ హన్మంత్ రెడ్డి

**-వైఎస్సార్ 77వ జయంతి వేడుకల్లో ఘన నివాళులు**

**ప్రజాసేవలో వైఎస్సార్ ఆదర్శప్రాయుడు అని కొనియాడిన కాంగ్రెస్ నాయకులు**

కుత్బుల్లాపూర్, జులై 8 (విజన్ ఆంధ్ర): మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్‌లో బుధవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రగతి నగర్ (276) డివిజన్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో వైఎస్సార్ చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రజాసేవలను, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. తర్వాత నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తదితర అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఎన్నో ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజలు మూడుసార్లు తిరస్కరించిన నేతకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేపై మాట్లాడే నైతిక హక్కు లేదు: సురేష్ రెడ్డి

-దూలపల్లి––జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్డు బీఆర్ఎస్ హయాంలోనే రూపుదిద్దుకుంది

-కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధికి కాంగ్రెస్ ముద్ర వేయాలని చూడటం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శ

-హ్యాట్రిక్ విజయంతో ప్రజల తీర్పు స్పష్టమైందని.. డిపాజిట్లు కోల్పోయిన చరిత్రను గుర్తు చేసిన మాజీ కార్పొరేటర్

-కాంగ్రెస్ పాలనలో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా పెరిగాయని ఆరోపణ

-ప్రజా హామీల అమలులో విఫలమైన ప్రభుత్వం విమర్శలతో వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటోందని ధ్వజమెత్తిన బీఆర్ఎస్

-కుత్బుల్లాపూర్‌లో కేపీ వివేకానంద్ ప్రజాదరణను దెబ్బతీయడం ఎవరి వల్లా కాదని స్పష్టం



కుత్బుల్లాపూర్, జులై 8 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లి––జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్డు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజల చేత వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాయకుడిపై విమర్శలు చేసే ముందు, వరుస ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శ్రీశైలం గౌడ్ గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దూలపల్లి––జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ఆలోచన, ప్రతిపాదనలు, అధికార అనుమతులు అన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతోనే జరిగాయని సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి తమ ఘనతగా చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. కుత్బుల్లాపూర్ ప్రజలు వరుసగా మూడు ఎన్నికల్లో కేపీ వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలబెట్టారని, అదే ప్రజలు శ్రీశైలం గౌడ్‌ను వరుసగా మూడు ఎన్నికల్లో తిరస్కరించి డిపాజిట్లు కూడా దక్కనివ్వలేదని గుర్తు చేశారు. అలాంటి ప్రజా తీర్పును విస్మరించి మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని అన్నారు. జీహెచ్ఎంసి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయిందని, సొంత నాయకులను కూడా గెలిపించుకోలేని పరిస్థితిలో ఉన్నవారు బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి సమస్యలు తీవ్రమయ్యాయని, గంటల తరబడి విద్యుత్ అంతరాయాలు ఎదురవుతున్నాయని, వీధి దీపాల నిర్వహణ, దోమల నివారణ చర్యలు అస్తవ్యస్తంగా మారాయని సురేష్ రెడ్డి ఆరోపించారు. ప్రజలు డెంగ్యూ, వైరల్ జ్వరాల భయంతో జీవిస్తున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రతిపక్షంపై అసంబద్ధ ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాల్సిన నాయకులు విమర్శల రాజకీయానికే పరిమితమవుతున్నారని అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రజల విశ్వాసంతో నిలిచిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రజాదరణను ఎవరూ దెబ్బతీయలేరని, ప్రజల్లో తిరస్కరణకు గురైన నాయకుల రాజకీయ విమర్శలను ప్రజలు నమ్మబోరని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు చింతల దేవేందర్, రవీందర్ యాదవ్, బూర్గుబావి సత్యనారాయణ, గంగయోల వెంకటేష్, దప్పు కిరణ్, పోలే శ్రీకాంత్, మహేష్, రాజు, రఘు, బాలాజీ, నరేష్, పెంటయ్య, సుదర్శన్, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్, మహమ్మద్ ఇస్మాయిల్, దుర్గారావు, విక్రమ్ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్లాపూర్ క్లస్టర్ కు ఏఈఓ లేక రైతుల అవస్థలు

**- పంటల సీజన్‌లో వ్యవసాయ సేవలకు అంతరాయం**

**- వెంటనే నియామకం చేపట్టాలని రైతుల విజ్ఞప్తి**

కొత్లాపూర్ : మండలంలోని కొత్లాపూర్ క్లస్టర్ కు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) పోస్టు ఖాళీగా ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, సాగు విధానాలపై సలహాలు, సూచనల కోసం రైతులు నిత్యం వ్యవసాయ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. ఏ విషయమైనా మండల కేంద్రంలోని కాయాలయానికి వెళ్లి తెలుసుకోవాలి అంటే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో విధులు నిర్వహించిన ఏఈఓ బదిలీపై వెళ్లినప్పటి నుంచి ఆ స్థానంలో ఇప్పటివరకు కొత్త అధికారిని నియమించకపోవడంతో వ్యవసాయ సేవలు ప్రభావితమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్, రైతుబంధు, రైతు బీమా, యూరియా బుకింగ్‌తో పాటు ఇతర వ్యవసాయ పథకాలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ఏఈఓ అందుబాటులో లేక రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.పంటల సాగు కీలక దశలో వ్యవసాయ విస్తరణ అధికారి లేకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, వెంటనే శాశ్వత ఏఈఓను నియమించి రైతులకు మెరుగైన సేవలు అందేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# తాడిచర్ల బ్లాక్-2 సింగరేణికి కేటాయింపుపై సంబరాలు

బెల్లంపల్లి జులై 08 విజన్ ఆంధ్ర : తాడిచర్ల బ్లాక్--2 బొగ్గు గనిని కేంద్ర ప్రభుత్వం వేలం ప్రక్రియ లేకుండా సింగరేణికి కేటాయించిన సందర్భంగా బుధవారం కాసిపేట మండలంలోని కాసిపేట--2 ఇంక్లైన్ గని ఆవరణలో బీఎంఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్ మాట్లాడుతూ తాడిచర్ల బ్లాక్--2 వల్ల సింగరేణికి ఏటా సుమారు 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రూ.64 వేల కోట్ల ఆదాయం సమకూరడంతో పాటు 1,200 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. సింగరేణి భవిష్యత్తులో ఇతర బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొంటే వాటి కేటాయింపునకు కూడా కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు గుర్రం ప్రదీప్, ఏరియా కార్యదర్శి చెట్టి వీరన్న, ఫిట్ సెక్రటరీ మంద రజనీకాంత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, శ్రీనివాస్, తోటపల్లి ఓంసాయి తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు లేక గందరగోళంలో ప్రభుత్వ కార్యాలయం



**ఏ శాఖ కార్యాలయమో తెలియక ప్రజల అయోమయం**

**- అధికారులు స్పందించాలని**

మర్పల్లి, జులై 8 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయానికి గుర్తింపు బోర్డు లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈ భవనం ఆర్ అండ్ బి (రోడ్లు, భవనాల శాఖ) కార్యాలయమా, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయమా అనే సందేహం వ్యక్తమవుతోంది. కార్యాలయానికి పేరు తెలిపే బోర్డు లేకపోవడంతో ప్రజలు తమ పనుల కోసం వచ్చినప్పుడు ఏ శాఖ కార్యాలయమో తెలుసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయానికి కనీసం గుర్తింపు బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ ఈ కార్యాలయానికి వస్తున్నప్పటికీ, బోర్డు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించకపోవడం విచారకరమని ప్రజలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ భవనం ఏ శాఖకు చెందినదో స్పష్టంగా తెలియజేసే విధంగా గుర్తింపు బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కోరుతున్నారు.

# సీసీ కెమెరాలతోనే వ్యాపారాలకు భద్రత

## వ్యాపారులకు ఏసీపీ కిరణ్ కుమార్ సూచన




బెల్లంపల్లి జులై 8 విజన్ ఆంధ్ర : వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు, ఇతర నేరాలను సమర్థ వంతంగా అరికట్టవచ్చని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వ్యాపారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి దుకాణం, కార్యాలయం, గోదాంలో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫుటేజీని కనీసం 30 రోజుల పాటు భద్రపరచాలని సూచించారు. ఇంకా కెమెరాలు ఏర్పాటు చేయని వ్యాపారులు వారంలోపు తమ దుకాణాల ముందు రహదారి స్పష్టంగా కనిపించేలా కెమెరాలు అమర్చు కోవాలని కోరారు. నగదు లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ**

బోథ్, జులై 8. (విజన్ ఆంధ్ర) పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవంలో భాగంగా బుధవారం బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు. మొక్కల మనుగడతోనే మానవ మనుగడకు ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్, బోథ్ మండల కన్వీనర్ మేరుగు భోజన్న, కాంగ్రెస్ నాయకులు బారె నాగేందర్, సన్నీ రెడ్డి, బొజ్జ సాయన్న, బోథ్ గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, టెక్నికల్ అసిస్టెంట్ మధు, బోథ్ పట్టణ వార్డ్ సభ్యులు కట్కూరి సాయి, మెడిచల్మ ప్రవీణ్, పద్మారావు, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాంతిఖని గనిలో పరికరాల కొరత.. వెంటనే నివారించాలి: ఏఐటీయూసీ

బెల్లంపల్లి, జులై 8 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి శాంతిఖని గనిలో రక్షణ, ఉత్పత్తికి అవసరమైన పరికరాల కొరతను తక్షణమే నివారించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ యూనియన్ ఆదేశాల మేరకు మంగళవారం శాంతిఖని గని ఫిట్ కార్యదర్శి రత్నం ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి దాడి రమేష్ ఆధ్వర్యంలో గని కాలరీ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు పలు అపరిష్కృత సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రత్నం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గత ఏడాది కాలంగా గనిలో పనులకు అవసరమైన డ్రిల్ బిట్లు, డ్రిల్ రాడ్లు, టెక్నీషియన్లకు అవసరమైన టూల్స్, ట్యూబ్‌లైట్లు, బూట్లు, సాక్స్, రక్షణ కళ్లద్దాలు తదితర సామగ్రి తీవ్ర కొరత ఉందన్నారు. బొగ్గు ఉత్పత్తికి కీలకమైన ఎస్‌డీఎల్ యంత్రాలు పూర్తిగా పాతబడిపోవడంతో ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటున్నాయని, వాటిని నిరంతరం నడపడం వల్ల ఆపరేటర్లు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.



మ్యాన్‌రైడింగ్‌కు సంబంధించిన హెల్మెట్లు, క్యాప్‌లాంపులు, జీఐ క్యానిస్టర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, షాట్ ఫైరర్ కేబుళ్లు వంటి అత్యవసర పరికరాలు కూడా తగినంత అందుబాటులో లేవని పేర్కొన్నారు. గనిలో 36 లెవల్ నుంచి 49 లెవల్ సౌత్ ప్రాంతంలో వెంటిలేషన్ సరిగా లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గాలి ప్రసరణ మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని కోరారు.

కేజీ టైమింగ్స్‌ను పాత విధానంలోనే కొనసాగించాలని, శాంతిఖని మైన్‌కు మెయిన్ రోడ్డు నుంచి ఇంటర్నల్ రోడ్డు నిర్మించాలని, ఫేస్ వర్కర్లతో పాటు ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు కేజీ మధ్యలోనే ఆగిపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేజీకి ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేయాలని మేనేజ్‌మెంట్‌ను కోరారు.

## ఉప సర్పంచ్‌ని పరామర్శించిన మాజీ ఎంపీపీ



బోథ్, జూలై 8. (విజన్ ఆంధ్ర) : బోథ్ మండలంలోని పిప్పల్దరి గ్రామ ఉప సర్పంచ్ బండారు స్వామిని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. అనారోగ్యంతో ఆదిలాబాద్ లోని అమ్మ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ బండారు స్వామిని అమ్మ ఆసుపత్రి లో పరామర్శించారు. ఈ సందర్భంగా అమ్మా ఆసుపత్రి వైద్యుడు డా. కార్తీక్ తో మాట్లాడి స్వామికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ బోథ్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, తుల హరీష్ తదితరులు ఉన్నారు.

## నడిరోడ్డుపై క్రికెట్, కబడ్డీ ఆడి వినూత్న నిరసన

- తెలిపిన బీఆర్ఎస్ నాయకులు
- రహదారి నిర్మాణం పూర్తయినా తొలగించని కరెంట్ పోల్స్‌తో ప్రమాదాల ముప్పు
- బీఆర్ఎస్ నాయకుడు మాడ హరీష్ రెడ్డి.



భూపాలపల్లి జిల్లా జులై 08 (విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్‌లో భూపాలపల్లి జంగేడు ప్రధాన రహదారి నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్నప్పటికీ, రహదారి మధ్యలో మరియు పక్కన ఉన్న కరెంట్ పోల్స్‌ను సంబంధిత అధికారులు ఇప్పటివరకు తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో రహదారి పైనే క్రికెట్, కబడ్డీ ఆడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

రహదారి విస్తరణ పూర్తయిన తర్వాత కూడా కరెంట్ పోల్స్‌ను తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో కరెంట్ పోల్స్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ శాఖ మరియు సంబంధిత మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు తక్షణమే స్పందించి కరెంట్ పోల్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ , బిఆర్ఎస్వై , బీ ఆర్ఎస్వీ నాయకులు దుంద్రా కుమార్ యాదవ్ , చీకటి గణేష్ , పెరటి అభిలాష్ రెడ్డి , బెజ్జెల వంశీ ,పూసల యుగేంద్ర చారి , అంగోత్ తిరుపతి నాయక్ , అకుదారి మనోహర్ , సందీప్ గౌడ్ , జోరు రాజ్కుమార్ ముదిరాజ్ , ఆదిత్య , భూక్యా హరీష్ నాయక్ , ఓనపాకల వంశీ , పవన్ , బాలు , వినయ్ పటేల్ తదితరులు పాల్గన్నారు.

## నూతనముగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

భూపాలపల్లి జిల్లా జులై 08 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ హాస్పిటల్‌ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకిరావడంఎంతోసంతోషకరమని,ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆస్పత్రులు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేస్తాయని అన్నారు. అరవింద్ హాస్పిటల్ ద్వారా భూపాలపల్లి జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలని,ఆస్పత్రి యాజమాన్యం సేవా దృక్పథంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వైద్య పరికరాలు, సౌకర్యాలను పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు,ఆస్పత్రి యాజమాన్యం సభ్యులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో వరుస మిస్సింగ్ కేసులు ఒకే కాలనీలో నమోదు కావడంతో పోలీస్ లకు సవాల్ గా మారింది

భూపాలపల్లి జిల్లా జులై 08 (విజన్ ఆంధ్ర ) ఘనపురం మండలం చెల్పూర్ శివారులో ఉన్నటువంటి రామప్ప క్వార్టర్స్ కు చెందిన ఒక వివాహిత కని పించకుండా పోయినట్లు స్థానిక ఎస్సై అశోక్ తెలి పారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. రామప్ప క్వార్ట ర్స్ లో నివసిస్తున్న ఒక సింగరేణి ఉద్యోగి భార్య మౌనిక (30) సోమవారం తెల్లవారుజామున ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఉదయం లేచి చూసేసరికి భార్య కని పించకపోవడంతో భర్త ఎక్కడ వెతికినా ఆమె ఆచూకీ లభించకపో వడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. విధుల నిమిత్తం వెళ్లిన ఓ సింగరేణి ఉ ద్యోగి అదృశ్యమైనట్లు గణపురం ఎస్సై అశోక్ తెలిపారు. మండలంలోని చెల్పూర్ గ్రా మ శివారు రామప్ప కాలనీకి చెందిన మేకల చిరంజీవి (30) సింగరేణి ఉద్యోగిగా పనిచేస్తున్నా డు. ఈ నెల 5న రాత్రి సుమారు 9 గంటలకు పరశురాంపల్లి పరి ధిలోని 8ఇన్లైన్ లో నైట్ డ్యూటీకి చిరంజీవి తన ఇంటి నుంచి బయలుదేరారు. అయితే మరుసటి రోజు ఉదయం అయినా ఆయ న తిరిగి ఇంటికి చేరుకోలేదు.



దీంతో ఆందోళన చెందిన భార్య అశ్వి ని బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గాలించినా ఫలితం లేకుండా పోయింది. చిరంజీవి మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుండటం తో మంగళవారం ఆమె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీ సులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ వరుస మిస్సింగ్ కేసులు నమోదు కావడం తో పోలీస్ లకు తలనొప్పి గా మారింది.

## రైతు సంక్షేమానికి... కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 08 జూలై 2026 (విజన్ ఆంధ్ర) :రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఏడీఏ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. మిషన్ పర్ కాటన్ ప్రొడక్టివిటీ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం తునికి ఖల్సా లో వంద శాతం సబ్సిడీపై పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ప్రతి రైతుకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయగా, ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద రూ 12 వేలు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు.



అంతేగాకుండా పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వ కొనుగోలు చేస్తుండగా, సన్న ధాన్యానికి రూ 500 బోనస్ అందిస్తున్న ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే నాణ్యమైన విత్తనాలను సాగుచేసి రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందాలని కోరారు. సిపిఎస్ పథకం క్రింద వర్గల్ మండలానికి 250 ఎకరాలకు 1000 పత్తి విత్తన ప్యాకెట్లు రాగా, రైతులకు అందజేస్తామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పత్తి పంట సాగులో సమతుల్య ఎరువుల నిర్వహణ, కలుపు యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గణేష్, చెన్నయ్య, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, మోహన్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు కడపల నరసింహ రెడ్డి, ఆత్మ కమిటీ సభ్యులు రంగ మహేందర్ గౌడ్, లింగ పద్మ, షరీఫ్, రెహమాన్, ఏఈఓలు సునీత, అనిత, భారతి, వినీత, మౌనిక, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అశోక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ బాధ్యులు సాయి గౌడ్, కాంగ్రెస్ నాయకులు నీల శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, బాబా బాయ్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

మందమర్రి, జూలై 8 (విజన్ ఆంధ్ర) : సింగరేణి అభివృద్ధి బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్ తెలిపారు. సంస్థ అభివృద్ధిలో భాగంగా మోదీ ప్రభుత్వం తాడిచర్ల–2 కోల్‌బ్లాక్ సింగరేణికి కేటాయిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సీనియర్ నాయకులు ఆరు ముళ్ళ పోషం, బంగారి వేణుగోపాల్,కట్ట ఈశ్వరచారి పాల్గొన్నారు.

## హరిత ప్రతిజ్ఞతో పచ్చని భవిష్యత్తుకు బాటలు

**-అవంతి నగర్ ఈస్ట్‌లో గోడపత్రిక ఆవిష్కరణ**

**-ప్రముఖులు, కాలనీ ప్రతినిధుల సమక్షంలో హరిత ప్రతిజ్ఞ**



కుత్బుల్లాపూర్, జూలై 8 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తేనే భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పర్యావరణ పరిరక్షణ చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో అవంతి నగర్ ఈస్ట్ కాలనీలో బుధవారం నిర్వహించిన హరిత ప్రతిజ్ఞ కార్యక్రమంలో గోడపత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు హరితహార ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ చైర్మన్ బోయపాటి ఫణికుమార్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్‌పర్సన్ బాకారం బుచ్చయ్య, కిరణ్ కెపిఎల్ నాయుడు, ఎలంద రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ హరిత ప్రతిజ్ఞ చేసి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు

## గంగా నీళ్లతో గ్రామదేవతలకు జలాభిషేకం



నిజామాబాద్ జులై08:( విజన్ ఆంధ్ర ) : సమృద్ధిగా వర్షాలు కురవాలని రెంజల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి ఆధ్వర్యంలో గత నాలుగు వారాలుగా గంగానీళ్లతో గ్రామదేవతలకు అభిషేకం నిర్వహించారు. ఇదే తరహాలో వచ్చే శుక్రవారం (10 వ తేదీన) కందకుర్తి నుండి గంగాజలాలను తీసుకువచ్చి గ్రామదేవతలకు అభిషేకం నిర్వహించనున్నట్లు సర్పంచ్ భర్త తిరుపతి బుజ్జి వెల్లడించారు. శుక్రవారం తెల్లవారుజామున దాదాపు 500 మందితో కాలినడకన కందకుర్తికి బయలుదేరనున్నట్లు తెలిపారు. కందకుర్తి నుండి గంగా జలాలను తీసుకువచ్చి పండగ వాతావరణం లో గ్రామదేవతలను పూజించనున్నట్లు తిరుపతి బుజ్జి స్పష్టం చేశారు. వర్షాలు కురవాలని, గ్రామంలో సకాలంలో వానలు పడాలని కోరుతూ గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా గంగానీళ్ల కార్యక్రమాన్ని గత నాలుగు వారాలుగా నిర్వహించారు. మహిళలు బోనాలు, గంగానీళ్లు తీసుకుని ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి, గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్షాలు కురవాలని గ్రామ దేవతలను గంగా జలాలతో పూజించనున్నారు. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడం కర్షకులను, ప్రజలను కలవర పెడుతుందని తిరుపతి బుజ్జి ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే ప్రతి ఒక్కరి ఇంట సుఖ సంతోషాలు వర్ధిల్లాలంటే సకాలంలో వర్షాలు కురవాలన్నదే తమ అభిప్రాయమని ఆయన తెలియజేశారు. సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఆశించిన మేరకు పంటలు పండుతాయని, భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య తీరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తమ ఆలోచనలకు గ్రామదేవతల అనుగ్రహం తప్పనిసరిగా ఉండాలన్నదే తమ అభిమతమని ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామ దేవతలను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, గంగా జలాలతో అభిషేకం చేసేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే నాలుగు వారాలు గ్రామదేవతలకు గంగా జలాలతో అభిషేకం చేశామని, ఈనెల 10వ తేదీన చివరగా పెద్ద ఎత్తున గ్రామ దేవతలను పూజించేందుకు కందకుర్తి నుండి గంగా జలాలను సమిష్టిగా తీసుకువస్తున్నామని తద్వారా గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు.

## ' వైఎస్ఆర్ సేవలు మరువలేనివి

**పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ఆర్**

**పేదల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డిది చెరగని ముద్ర**

**వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి**

**పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, జులై 8 :(విజన్ ఆంధ్ర ) : స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరువురాని నేతగా ప్రజల్లో నిలిచిపోయారని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చిన్నస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎగిదారని, పేదల కష్టాలను తెలుసుకొని వారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చారని వివరించారు. వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో దర్శనమిస్తాయని, వారి ఆశయాలను అన్ని రాజకీయ పార్టీల నేతలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమంలో వైఎస్ఆర్ కు ఎవరు సాటి లేరని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన వధ కాలు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయని అన్నారు. పేదల పెన్నిధి వైఎస్సార్ అందరి మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితో పాటు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఆయన చేసిన సేవలు అమోఘమని అన్నారు. ఇప్పటికీ ప్రజలలో మరువలేని నాయకుడిగా చిరస్థాయిగా ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. ముఖ్యంగా రైతులకు ఏక కాలంలోనే రుణమాఫీ చేసి వారి గుండెల్లో దేవునిలా ఆధరించబడుతున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, రుణమాఫీ,108, ఫీజు రీయింబర్సుమెంట్, ఆరోగ్యశ్రీ, పెన్షన్, ఉచిత వైద్యం ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్య విషయంలో కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరులో నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన మార్కు మరెవ్వరికీ సాధ్యం కాదని కొనియాడారు. ప్రజలు ఆరాధించే గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆ మహనుభావుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో దారుణ ఘటన

**- విద్యార్థిపై ప్రిన్సిపాల్ లైంగిక దాడి యత్నం**

**- కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ప్రిన్సిపల్ పై కంప్లైంట్ ఇచ్చిన బాధిత విద్యార్థి**

**- తక్షణమే పీజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రోడ్డు ఎక్కిన విద్యార్థులు**

కొల్లాపూర్ జూలై 8 : (విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన కొందరు గురువులే విద్యార్థులతో తమ కామ కోర్కెలను తీర్చుకోవడానికి విద్యార్థుల తో వికృత చేష్టలు చేస్తూ అసంఘిక కార్యక్రమాలకు దిగుతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోతున్నారు. కేసుల పాలు అవుతున్నారు. భారత రాజ్యాంగంలో చట్టాలు ఎంత బలంగా ఉన్నా వాటిని లెక్కచేయకుండా చట్టం మన చుట్టంలా భావిస్తూ తప్పు చేస్తే ఎవడో ఒకడు రాజకీయ నాయకుడు మనల్ని విడిపిస్తాడని విర్రవీగుతూ విద్యార్థులపై అసంఘిక కార్యక్రమాలకు తరచుగా అలవాటు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాంటి ఘటననే నాగర్కర్నూల్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. వార్త పూర్తి వివరాలకు వెళితే, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ప్రభుత్వ పీజీ కాలేజీలో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. టీసీ కోసం వచ్చిన ఓ విద్యార్థితో ప్రిన్సిపాల్ అనుచితంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలోనే విద్యార్థిని మంగళవారం రాత్రి 10 గంటలకు తన రూమ్‌కు పిలిపించుకుని లైంగిక దాడికి యత్నించడంతో ప్రిన్సిపాల్ ప్రైవేట్ పార్ట్ ను విద్యార్థి కొరికేశాడు. దీంతో ప్రిన్సిపాల్ నగ్నంగానే పారిపోవడంతో, సదరు విద్యార్థి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ప్రిన్సిపాల్ పై ఫిర్యాదు చేశాడు. బాధిత విద్యార్థి ఫిర్యాదు ప్రకారం.. పాలమూరు వర్సిటీ పరిధిలోని కొల్లాపూర్ పీజీ కాలేజీలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్నాడు. టీసీ కోసం వచ్చిన అతనిపై ప్రిన్సిపాల్ కొంతకాలంగా అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు అని తోటి విద్యార్థులు తెలిపారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థిని తన గదిలోకి పిలిపించుకున్నాడు. అనంతరం విద్యార్థిపై లైంగిక దాడికి యత్నించాడు. ప్రిన్సిపాల్ తనపై చేస్తున్న చిత్రహింసలను భరించలేని విద్యార్థిని కోపంతో ప్రిన్సిపాల్ ప్రైవేట్ పార్ట్సను కొరికేసి, అక్కడి నుంచి తప్పించుకున్నాడు. అనంతరం సదరు విద్యార్థి ఇతర విద్యార్థులకు జరిగిన విషయం చెప్పాడు.

విషయం తెలియగానే ఇతర విద్యార్థులు ప్రిన్సిపాల్ నివాసానికి చేరుకున్నారు. ఒక్కసారిగా పెద్ద ఎత్తున విద్యార్థులు రావడంతో భయపడిపోయిన ప్రిన్సిపాల్ నగ్నంగానే అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో తోటి విద్యార్థుల సాయంతో బాధిత విద్యార్థి కొల్లాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. తనపై ప్రిన్సిపాల్ కొద్దిరోజులుగా చేస్తున్న శారీరక, మానసిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక ప్రిన్సిపాల్ రాక కోసం పీజీ విద్యార్థులు రాత్రంతా పడిగాపులు కాశారు. ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డుపై బైటయించి ప్రిన్సిపల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చూడాలని వాళ్లు కోరారు.

# బాన్సువాడ నియోజకవర్గం లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

## బాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం నాయకులు......



బాన్సువాడ జులై 8 (విజన్ ఆంధ్ర ). ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాలు గ్రామీణ ప్రాంతాల్లో వైయస్సార్ చిత్రపటాలకు పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొని వైయస్సార్ జిందాబాద్, వైఎస్ఆర్ జిందాబాద్ అంటూ చేశారు. అనంతరం కూనిపూర్ గ్రామ సర్పంచ్ బోయిడి లక్ష్మణ్ మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను సందర్భంగా గుర్తు చేసుకుంటూ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల చెందిన నిరుపేదలకు ఒక అభయ హస్తం లాగా ఉన్న మహోన్నత వ్యక్తి అని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రారాజు రైతు బాంధవుడు పేదల పెన్నిధి మన ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వర్ని మండల్ కునీపూర్ గ్రామం లో జయంతి ఉత్సవాలు సర్పంచ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనం గా జరుపుకోవడం జరిగింది. ఈ కార్య క్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి 77 వ జయంతి వేడుకలు



మిడ్జిల్ ,జూలై 8 , ( విజన్ ఆంధ్ర ): రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. ప్రజలనే తన కుటుంబంగా భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడిగా ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా మిడ్జిల్ న్యూ బస్సు స్టాండ్ అంబేద్కర్ పార్క్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మండల అధ్యక్షులు తంగెళ్ల అల్వాల్ రెడ్డి , మిడ్జిల్ టౌన్ సర్పంచ్ ఎడ్ల శంకర్ సీనియర్ నాయకులు వెంకటయ్య , బాల్ రెడ్డి , సంపత్ ,విజయ్ కుమార్ , నరేందర్ రెడ్డి , పర్వతాలు , ఆడమ్ ,జహీర్, కృష్ణ , ఒస్మాన్ ,భాస్కర్ రెడ్డి ,రామ్ గౌడ్ ,బాలయ్య , పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని ఆనాడు ఆయన చేసిన సంక్షేమ పథకాలు ఆరోగ్యశ్రీ రైతులకు అండగా ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిది అని తెలియజేశారు అనంతరం జోహార్ వైయస్సార్ అని నినాదాలు చేశారు.

# డివైడర్లు తొలగించండి...

- ట్రాఫిక్‌కు విముక్తి కల్పించండి
- నెల క్రితం యూజీడీ పనుల కోసం ఏర్పాటు చేసిన డివైడర్లు ఇంకా యథాతథం
- పనులు పూర్తయినా తొలగించకపోవడంతో వాహనదారులకు నిత్యం అవస్థలు
- ఎమ్మెల్యే కేపీ వివేకానందకు స్థానికుల వినతిపత్రం
- ట్రాఫిక్ అధికారులతో వెంటనే మాట్లాడిన ఎమ్మెల్యే
- విలేజ్ వాహనాలకు ఎడమ మలుపు, నారాయణ ఆస్పత్రి వద్ద యూ-టర్న్‌కు ప్రతిపాదన
- త్వరలో సమస్యకు పరిష్కారం లభిస్తుందనే స్థానికుల ఆశాభావం

సూరారం, జూలై 8 (విజన్ ఆంధ్ర): సూరారం ఎక్స్‌రోడ్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పైప్‌లైన్ పనుల కోసం నెల రోజుల క్రితం రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన డివైడర్లు ఇప్పటికీ తొలగించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చౌరస్తా వద్ద యూజీడీ పనులు ఇప్పటికే పూర్తయినప్పటికీ ట్రాఫిక్ ఆంక్షలను కొనసాగించడం వల్ల ప్రతిరోజూ వేలాది మంది వాహనదారులు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేజ్ వైపు నుంచి వచ్చే వాహనాలను నేరుగా అనుమతించకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజలు అనవసరంగా చుట్టూ తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల సమయం, ఇంధనం వృథా కావడంతో పాటు ఎక్స్‌రోడ్ పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కోల శ్రీకాంత్, కె. శ్రీనివాస్ రెడ్డి, విక్రం రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సురేష్, ప్రసాద్, కేశవ్, గోపాల్ రెడ్డి, అనీఫ్ తదితరులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి వినతిపత్రం సమర్పించారు. విలేజ్ నుంచి వచ్చే వాహనాలను ఎడమవైపుకు



మళ్లించి, నారాయణ ఆస్పత్రి వద్ద యూ-టర్న్ సౌకర్యం కల్పించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమస్యపై వెంటనే స్పందించి స్థానిక ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. యూజీడీ పనులు పూర్తైనందున ఇక ఆలస్యం చేయకుండా డివైడర్లను తొలగించి, సిగ్నల్ వ్యవస్థను యథావిధిగా పునరుద్ధరించి ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకురావాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే సత్వర స్పందనపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నెల రోజులుగా కొనసాగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తే ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వేలాది మంది వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు పిల్లలను చేర్పించిన సీఆర్పీ వినయ్ దంపతులు

చౌటకూర్ జూలై 08 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన సీఆర్పీ వినయ్ దంపతులు ప్రభుత్వ విద్యపై తమకున్న విశ్వాసాన్ని చాటుతూ తమ ముగ్గురు పిల్లలు జై, మిథున్, ఆద్యలను కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీఎస్ సుల్తాన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకంతో వారు తీసుకున్న ఈ నిర్ణయం ఇతర తల్లిదండ్రులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని విద్యావేత్తలు, ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.సీఆర్పీ వినయ్ దంపతులు తీసుకున్న ఈ నిర్ణయం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించడంలో దోహదపడుతుందని పలువురు ప్రశంసించారు. వారి సేవాభావానికి, ప్రభుత్వ పాఠశాలల పట్ల చూపిన నిబద్ధతకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు..

కుకునూరుపల్లి, జులై 08,విజన్ ఆంధ్ర : కొండపాక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నూకల మహాదేవ్ సిద్దిపేట జిల్లా అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2026 ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో జరిగిన పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచారు. అతనికి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ వారు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని, చక్కటి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నర్రా భాస్కర్ రెడ్డి లను అభినందించారు. విద్యార్థి ఇదే విధమైన ప్రతిభ కనబరుస్తూ అత్యున్నత స్థానానికి చేరుకోవాలన్నారు.

# దొంగతనం పై పిర్యాదు చేశాం

## – ఈఓ రమేష్ బాబు

ఉరవకొండ జులై 8, ( విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నాహోబిలంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు శ్రీ ఉద్భవ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హుండీలో ఉన్న నగదును ఎత్తుకెళ్లినట్లు గుర్తించి వెంటనే ఉరవకొండ పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని ఆలయ ఈఓ రమేష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యధావిధిగా ఆలయ అర్చకులు మయూరం బాలాజీ బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ చేసేందుకు దేవాలయ ప్రధాన తలుపులు తెరవగా ద్వారా బీగం ధ్వంసం చేసినట్లు లోనికి వెళ్లి పరిశీలించగా హుండీ లాకర్ పగులగొట్టి అందులో ఉన్న నగదును దుండగులు దొంగలించినట్లు గుర్తించారని అన్నారు. అయితే విలువైన వస్తువులు ఇదివరకే బ్యాంకు లో భద్రపరచడంతో ఎటువంటి పెద్ద నష్టం జరగలేదని ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపు ఇదివరకే జరగడంతో అందులో ఇంచు మించు ఐదు నుచి ఆరు వందల రూపాయి ఉండొచ్చాని పేర్కొన్నారు. పోలీసులు క్లూస్ టీమ్ జరిపిన పరిశీలనలలో ఎటువంటి ఆధారాలు లభించలేదని రమేష్ బాబు తెలిపారు. ఇది కేవలం దేవాలయ విలువలను అప్రతిష్టపాలు చేయాలనే ఉద్దేశంతో చేసినట్లు స్పష్టంగా కనబడుతుందని త్వరలోనే దుండగులు ఎవరనేది పోలీసుల విచారణలో తెలుతుందని ఈఓ రమేష్ బాబు స్పష్టం చేశారు.

## నిబంధనల మేరకే నిధులు ఖర్చు - హిదాయతుల్లా

అనంతపురం రూరల్, జులై 8 ( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ నియమ నిబంధనలమేరకే పంచాయతీ నిధులను ఖర్చు చేస్తున్నామని రుద్రంపేట పంచాయతీ మొదటి శ్రేణి కార్యదర్శి హిదాయతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాము గ్రామానికి ఏదైతే అవసరమో వాటికీ మాత్రమే నిధులను ఖర్చు చేస్తున్నమే తప్ప అనవసరంగా నిధులను దుర్వినియోగం చేయడంలేదని ఇక ముందుకూడా చేయబోమని కార్యదర్శి అన్నారు. నిధులు పక్కదారి పట్టాయనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని హిదాయతుల్లా స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు - వెంకటస్వామి

అనంతపురం విద్య , జులై 8 ( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేసిన, స్టేషనరి విక్రయించిన ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాలలు కచ్చితంగా పిల్లలకు ఆట స్థలం, తాగునీరు, గాలివెలుతురు వచ్చేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా పాఠశాలల యాజమాన్యలాలను ఆదేశించారు. నిబంధనలను పాటించలేని పాఠశాలలపై కఠినంగా వ్యవహరించిన పూర్తిగా రద్దు చేసేలా చర్యలు తీసుతుంటామని ఎంఈఓ స్పష్టం చేశారు.

## కొల్లాపూర్ పీజీ కళాశాల ఘటనపై

## కఠిన చర్యలు తీసుకోవాలి




**- బీఎస్పీ డిమాండ్**

**-కొల్లాపూర్ బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి**

కొల్లాపూర్ జూలై 8 : ( విజన్ ఆంధ్ర ) : కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఒక విద్యార్థిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చిన సంఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది. విద్యా సంస్థలు విద్యార్థులకు భద్రత, నైతిక విలువలు, విశ్వాసానికి నిలయాలుగా ఉండాల్సిన సమయంలో ఇలాంటి సంఘటనలు జరగడం అత్యంత ఆందోళనకరం.ఈ ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపి, సంబంధిత ప్రిన్సిపల్‌ను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేస్తోంది.
అదేవిధంగా బాధిత విద్యార్థికి పూర్తి రక్షణ కల్పించి, విద్యార్థులపై ఎలాంటి ఒత్తిళ్లు లేదా వేధింపులు జరగకుండా ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలి.విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా కళాశాలల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ బాధ్యత.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల్లో ఫిర్యాదు వ్యవస్థను మరింత బలోపేతం చేసి, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ నాయకులు కోరారు.

## ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ జన్మదిన వేడుక

తెలకపల్లి, జులై 7 (విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు కేకును కట్ చేసి బాణాసంచా కాల్చి నినాదాలు చేశారు ఈ సందర్భంగా సర్పంచి కొమ్ము చంద్రశేఖర్ మాట్లాడుతూ మందకృష్ణ ఏబిసిడిల వర్గీకరణ కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు అదేవిధంగా ఆరోగ్య శ్రీ, 108 లాంటి ఎన్నో సంక్షేమ పథకాలకు మందకృష్ణ కృషి ఉందని అన్నారు కార్యక్రమంలో, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య,వార్డు మెంబర్లు,ఎల్లస్వామి, మల్లేష్,చిన్న, శ్రీను, నాయకులు ఆనంద్, స్వేరోనాయకులు పరమేశ్వర్ ,హమాలి సంఘం నాయకులు,బాబు జగ్జీవన్ రామ్ అధ్యక్షులు మహేష్, నాయకులు భారీగారి లక్ష్మణ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశాల్లో సత్తా చాటిన పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

బిజినపల్లి,జూలై 08(విజన్ ఆంధ్ర).. శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్), పాలెం తెలుగు విభాగం విద్యార్థులు జఖజుజు--2026లో విశిష్ట ప్రతిభ కనబరిచి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు.తెలుగు విభాగానికి చెందిన విద్యార్థులు కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్‌లో 1.సంగిశెట్టి శైలజ- ఆల్ఇండియా 4వ ర్యాంకు
హాల్ టికెట్ నెం. 230330356352023, రోల్ నెం. ూ040100005
2. కంచ మల్లేశ్వరి - ఆల్ఇండియా 27వ ర్యాంకు
హాల్ టికెట్ నెం. 230330356352014, రోల్ నెం. ూ040100001,
3. బి.శేఖర్, ఆల్ఇండియా 46వ ర్యాంకు
హాల్ టికెట్ నెం. 230330356352005, రోల్ నెం. ూ040100002ఈ విజయాలతో కళాశాల ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రాములు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. వారి కృషి, పట్టుదల, అంకితభావం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలలో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.తెలుగు విభాగ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విజేత విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రయాణం సాఫీగా సాగేదెన్నడు?

## - సరిపడా బస్సులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

రాజోలి, జులై08(విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సేవలు పెంచినప్పటికీ, బస్సుల సంఖ్య పెరగలేదు. దీనివల్ల రద్దీగా ఉండే బస్సుల్లో విద్యార్థులు నరక యాతన తో ప్రయాణిస్తున్నారు. ప్రధానంగా శాంతినగర్ నుండి వచ్చే బస్సులో ఉదయం పూట రద్దీ ఎక్కువగా ఉండడంతో వెంకటాపురం, పర్దిపురం గ్రామాల్లోని విద్యార్థులు పాఠశాల, కళాశాలకు రద్దీ బస్సులో నరక ప్రాయంగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో సరైన రవాణా సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శాంతినగర్ నుండి ఐజ వెళ్లే మార్గంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సుల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రయాణం నరకంగా మారింది.
ఫుట్‌బోర్డ్ ప్రయాణం.. ప్రాణాల మీద ఆశ:
సమయానికి బస్సులు రాకపోవడం, ఒకవేళ వచ్చినా ప్రయాణికులతో కిక్కిరిసిపోతుండటంతో విద్యార్థులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. బస్సు డోర్ల వద్ద వేలాడుతూ, కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా స్థలం లేని పరిస్థితుల్లో విద్యార్థులు ప్రమాదకరంగా ఫుట్?బోర్డులపై ప్రయాణిస్తున్నారు.విద్యార్థులు చదువుల కోసం ప్రతిరోజూ ఇంతటి ప్రమాదకర ప్రయాణం చేయాల్సి రావడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
గంటల తరబడి ఎదురు చూపులు :ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అని చెబుతారు. కానీ ఆ ఆర్టీసీ బస్సులే సమయానికిరాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు బస్టాండ్ల వద్ద ఎంత సేపు బస్సు కోసం ఎదురు చూసినా బస్సులో ఎక్కేందుకు ఖాళీ అన్నది ఉండటం లేదు. అరకొర బస్సులతో బస్సు స్టాప్స్?లోనే ప్రయాణికులు, విద్యార్థులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోంది. దీనివల్ల ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు,కాలేజీలకు వెళ్లే వారు ఆర్టీసీ బస్సు కోసం ఎదురుచూస్తే సమయానికి చేరుకునే వీలే లేదు అన్నట్లు మారింది టీజీఎస్?ఆర్టీసీ బస్సుల తీరు.



అధికారులుస్పందించాలి
ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో మరియు సాయంత్రం తిరిగి వచ్చే వేళల్లో శాంతినగర్ - ఐజ మార్గంలో అదనపు బస్సులను నడపాలని విద్యార్థులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం సాధ్యం

కుల్కచర్ల, జులై, 08(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం సాధ్యం అని పీఏసీఎస్ చైర్మన్ భీరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ తెలిపారు. కుల్కచర్ల చౌరస్తాలో ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యేల చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులకు ఇందిరమ్మ రైతు భరోసా నిధులను అందించి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎకరాకు రూ.6 వేలు అందించినట్లు చెప్పారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు



భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ఇందుకు గాను సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. రైతును రాజుగా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళు తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ చిరస్మరణీయం

## – డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 09:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, రూ.2 బియ్యం వంటి సంక్షేమ పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఆయన ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – డా. నవ్య కాంత్



కల్లూరు, జులై 08(విజన్ ఆంధ్ర) : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, అతిసార వ్యాధులు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. నవ్య కాంత్ తెలిపారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర నీరు నిలిచే వస్తువులను వారానికి ఒకసారి శుభ్రం చేయాలని సూచించారు. దోమల నివారణకు పూర్తి చేతుల దుస్తులు ధరించడం, దోమతెరలు, మస్కిటో రిపెలెంట్లు ఉపయోగించడం మంచిదని తెలిపారు. తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే వినియోగించాలని, తాజా మరియు పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రమైన ఆహారాన్ని తినకుండా ఉండాలని సూచించారు. జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి, వాంతులు, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని కోరారు. స్వయంగా మందులు వాడకుండా ఉండాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహించే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యాన్ని పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని డా. నవ్య కాంత్ తెలిపారు.

## హథీరాం బావాజీ ఆశయాలకు సహకరించండి :

### – ట్రస్ట్ చైర్మెన్ శివా నాయక్

తిరుపతి: హథీరాం బావాజీ ఆశయాలకు సహకరించి, బావాజీ ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని లక్షిస బంజారా పెద్దలకు శ్రీ బాలాజీ హథీరాం బావాజి మందిర చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బుక్కే శివానాయక్ విజ్ఞప్తి చేసారు. తిరుపతి వేదాంతపురంలోని హథీరాం బావాజీ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ట్రస్ట్ చైర్మెన్ శివానాయక్ ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన లక్షిస బంజారా పెద్దలకు స్వాగతం పలికి, వారిని ఘనంగ సత్కరించడం జరిగింది. దేశంలో మరెక్కడా లేని హథీరాం బావాజీ ఆలయాన్ని నిర్మించిన శివానాయక్ ను ఈ సందర్భంగా బంజారా నాయకులు అభినందించడం జరిగింది. సేవాలాల్ మహారాజ్ ఆశయాల మేరకు మనమందరం కలిసిమెలిసి వెల్లాలని, హథీరాం బావాజీ ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని, ఈ నెల 18, 19 తేదిలలో జరిగే హథీరాం బావాజీ జయంతి వేడుకలకు అందరు రావాలని శివానాయక్ విజ్ఞప్తి చేసారు. అతి త్వరలో తమ పెద్దలు బిజెపి నాయకులు అమిత్ షా ను కలిసి తిరుపతి బావాజీ మందిర అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరుతున్నట్లు వారు వివరించారు. హథీరాం బావాజీ మందిర్ ఆలయ అభివృద్దే తన ధ్యేయమని, బావాజీ ఆశయాలను అమలు పరుస్తామని శ్రీ బాలాజీ హథీరాం బావాజీ మందిర్ ట్రస్ట్ చైర్మెన్ బుక్కేశివా నాయక్ స్పష్టం చేసారు.



# ప్రభుత్వ ఆస్పత్రికి రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలి

**– ఆస్పత్రిలో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలి**

**– సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**– దండుమైలారం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన సీపీఐ(ఎం)**

ఇబ్రహీంపట్నం, జూలై 8 (విజన్ ఆంధ్ర ): దండుమైలారం ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న డాక్టర్ దివ్య డిప్యూటేషన్ పై వచ్చిందన్నారు. తనకు ఆరోగ్యం బాగాలేక 15 రోజుల సెలవుపై ఉందన్నారు. వర్షాకాలం సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కనుక డాక్టర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కనుక రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలన్నారు. ఆసుపత్రికి దండుమైలారం, నెర్రపల్లి, రాయపోల్, ముక్కునూరు, నాగన్ పల్లి గ్రామాల నుంచి వచ్చే రోగులకు సరిపడా సిబ్బంది లేదన్నారు. అనారోగ్యానికి గురైన రోగులకు ఆసుపత్రిలో రక్త, మూత్ర పరీక్షలు చేయకుండా కొందాపూర్ హాస్పిటల్ లో చేయడం ద్వారా పరీక్షల రిపోర్టులు ఆలస్యంగా పరీక్ష రిపోర్టు రావడంతో ప్రజలందరూ ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారన్నారు. తద్వారా ప్రయివేటు ఆసుపత్రిలో నిలువు దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు వ్యవసాయ పొలాల్లో పనిచేస్తున్న వారికి పాము కాటుకు చికిత్స అందుబాటులో ఉండాలన్నారు. 6 పడకల ఆసుపత్రి అయినప్పటికీ వచ్చే రోగులకు సరైన ట్రీట్మెంట్ ఇవ్వకుండా టాబ్లెట్లకే పరిమితం చేస్తున్నారన్నారు. కనుక స్కానింగ్, ఎక్రే, రక్త, మూత్ర పరీక్షలు చేసేటట్టు ఆసుపత్రిలోనే ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిని శుభ్రంగా ఉంచడానికి వర్కర్లు లేరన్నారు. ఆస్పత్రిలో మరుగుదొడ్లకు నీళ్లు లేక మహిళ సిబ్బంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు తులసిగారి నర్సింహ, రమేష్, జంగయ్య, లింగస్వామి, యాదగిరి, వెంకటేష్, కాకి రమేష్, కాస మల్లేష్, మంకు జంగయ్య, అంజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా తాగునీటిలో మట్టి, దుమ్ము..

## చౌటకూర్ గ్రామస్తుల

### – వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి

చౌటకూర్, జూలై 08 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండల కేంద్రంలో మంజీరా తాగునీటి సరఫరాపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా గ్రామంలోని మంజీరా వాటర్ ట్యాంక్ నుంచి మట్టి, దుమ్ము కలిసిన మురికి నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటితో పాటు గృహ అవసరాలకు కూడా ఇదే నీటిని వినియోగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంక్‌లోకి మట్టి చేరడం వల్లే నీరు కలుషితమవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను ప్రశ్నించగా, వాటర్ ట్యాంక్‌లో సాంకేతిక లోపం ఉండవచ్చని, లేదా గ్రామంలో ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా చెబుతున్నారని తెలిపారు. అయితే సమస్యకు గల అసలు కారణాన్ని గుర్తించి మరమ్మతులు చేపట్టడంలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కలుషితమైన నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వాటర్ ట్యాంక్‌ను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి, పైప్‌లైన్‌లను తనిఖీ చేసి లీకేజీలు ఉంటే మరమ్మతులు చేపట్టి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కబ్జాలపై బీఆర్ఎస్ పోరుబాట

**– ప్రభుత్వ భూముల కబ్జాలపై కాంగ్రెస్ నేతల కన్ను ?**

**– బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**– మునుగనూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల మీడియా సమావేశం**

ఇబ్రహీంపట్నం, జూలై 8 (విజన్ ఆంధ్ర ) : ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రభుత్వ భూములపై కాంగ్రెస్ నేతల కన్ను పడిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం దర్జాగా కబ్జాలు చేస్తోందని మండిపడ్డారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ గ్రామంలో సర్వే నెం 44లో కబ్జాకు గురైన రూ.200 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....మునగనూర్ సర్వే నెం 44లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమి గత 70 సంవత్సరాలుగా ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగానే ఉందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొందరి దృష్టి ఈ భూమిపై పడుతుందని గుర్తించి, “ఇది ప్రభుత్వ భూమి” అని బోర్డులు ఏర్పాటు చేయించామని తెలిపారు. 15 సంవత్సరాల పాటు ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురికాకుండా ఈ భూమిని కాపాడామని, భవిష్యత్తులో కాలనీవాసుల అవసరాల కోసం వినియోగించాలని భావించామని అన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ముందుగా కంబాలపల్లి సులోచన పేరుపై, అనంతరం గోపాల్ పేరుతో రాత్రికి రాత్రే అధికారులపై ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్లు జరిపించారని పేర్కొన్నారు. 15 సంవత్సరాలుగా ఎలాంటి వివాదం లేని ప్రభుత్వ భూములు ఇప్పుడు ఒక్కసారిగా ఎందుకు కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం “దోచుకో... దోచింది దాచుకో” అనే విధానంతో వ్యవహరిస్తోందనే అనుమానం వస్తుందన్నారు. ఇలాంటి అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో చాలా చోట్ల భూములు కబ్జాకు గురవుతున్నాయని, ముందు ముందు అన్ని బయటపెడతామని హెచ్చరించారు. అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించాలన్నారు. ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉండే రాజకీయ నాయకుల కోసం ప్రభుత్వ భూములను కబ్జా చేయించి మీ ఉద్యోగాలను, మీ జీవితాలను ప్రమాదంలో పడేయొద్దన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చివరి వరకు పోరాడుతుందని భరోసా కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కబ్జాలను సహించమని అన్నారు. కబ్జాలకు పాల్పడే నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, దండెం రాంరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, నాయకులు గౌతమ్ రెడ్డి, బిందు రంగారెడ్డి, మోహన్ గుప్తా, మర్రి సంపతీశ్వర్ రెడ్డి, ఏనుగు ఆనంద్ రెడ్డి, జెర్కోని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరం

- ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి : డాక్టర్ హారిక

చర్ల, జూలై 8 (విజన్ ఆంధ్ర): మలేరియా ప్రభావిత మారుమూల గ్రామాలైన రాళ్లపురం, ఉయ్యాలమడు ప్రాంతాల్లో బుధవారం కొయ్యూరు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు, చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హారిక నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు,
ఈ శిబిరాల్లో భాగంగా గ్రామస్తులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు, ఈ వైద్య సేవలను మొత్తం 46 మంది గ్రామస్తులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, వర్షాకాలంలో మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలని కోరారు, అలాగే తాగే నీటిని తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన తర్వాతే వినియోగించాలని, ఆహార పదార్థాలను మూతపెట్టి భద్రపరచడంతో పాటు ఎల్లప్పుడూ వేడి ఆహారాన్నే తీసుకోవాలని స్పష్టం చేశారు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించిన డాక్టర్



హారిక, ప్రస్తుతం చిన్నారుల్లో అలర్జీ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు, రోజుకు రెండు పూటలా గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలని, వాగులు మరియు చెరువుల్లోని కొత్త నీటిలో బ్యాక్టీరియా ఉండే ప్రమాదం ఉన్నందున ఆ నీటిలో స్నానం చేయించవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు.
ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ ప్రొవైడర్ తులసి, హెల్త్ అసిస్టెంట్లు ధర్మారావు, స్వరూప, అలాగే ఆశా కార్యకర్తలు భద్రమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ తెలంగాణ ఎండోమెంట్ సెల్ జిల్లా కో–కన్వీనర్‌గా గొల్ల భాను ప్రసాద్ నియామకం

చౌటకూర్ జూలై 08 (విజన్ ఆంధ్ర ):– మండలం ఉప్పర్‌గూడెం గ్రామానికి చెందిన శ్రీ గొల్ల భాను ప్రసాద్ భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎండోమెంట్ సెల్ (ధార్మిక విభాగం) సంగారెడ్డి జిల్లా కో–కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ఆయన మరింత కృషి చేసి, ధార్మిక కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నియామకం ఉప్పర్‌గూడెం గ్రామంతో పాటు చౌటకూర్ మండలానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని పలువురు పేర్కొన్నారు.

## మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా స్లాట్ బుకింగ్ కు అవకాశం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్, జూలై 08:( విజన్ ఆంధ్ ) : రైతులకు అవసరమైన యూరియా ఎరువుల పంపిణీని మరింత సులభతరం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మీ–సేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా స్లాట్ బుకింగ్ కు అవకాశం కల్పించిందని సూచించారు. అన్ని మీ సేవ (వీవమావబు) కేంద్రాల్లో యూరియా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు.
స్మార్ట్‌ఫోన్ లేని రైతులు, స్వయంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ–సేవ కేంద్రాన్ని సందర్శించి యూరియా స్లాట్‌ను సులభంగా బుక్ చేసుకోవచ్చని అన్నారు.
స్మార్ట్‌ఫోన్ సౌకర్యం లేని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో తమ అవసరాలకు సరిపడా యూరియా ఎరువులు పొందాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ విషయమై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## బ్యాంకు శాంతమ్మ ఆధ్వర్యంలో జేబీ శ్రీనివాస్‌కు సన్మానం

తిరుపతి, జూలై 8: తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన జేబీ శ్రీనివాస్ ను టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ ఆధ్వర్యంలో 500 మంది మహిళలతో కలిసి గజ పూలమాలతో సత్కరించారు. బుధవారం జేబీ శ్రీనివాస్ కార్యాలయంలో జెబి ని బ్యాంకు శాంతమ్మ నేతృత్వంలో మహిళలు శాలువాతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో బ్యాంకు శాంతమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా గుర్తింపు పొందిన జేబీ శ్రీనివాస్ ను నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం తిరుపతి నియోజకవర్గంలో పార్టీకి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో జేబీ శ్రీనివాస్ నాయకత్వంలో అధికారం చేపట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా జేబీ శ్రీనివాస్ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆమె ఆకాంక్షించారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రజలకు అందుబాటులో ఉండి కూటమి పార్టీల నేతలను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ మంచి పాలనను అందించాలని ఆమె కోరారు. సన్మానించిన వారిలో మహిళా సంఘాల నేతలు అనిత, రేవతి, వైష్ణవి, భారతి, యశోద, జాహ్నవి, సుజాత, రజిని, మల్లిక, రేఖ, మినమ్మ, అలీషా, జుబేదా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్లలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యటన

## అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం

చర్ల, జులై 8 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్ చర్ల మండలంలో బుధవారం పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ప్రభుత్వ కార్యకలాపాలపై ఆరా తీశారు

**సమీక్షించిన అంశాలు**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ అక్కడ అమలవుతున్న వివిధ పథకాలు మరియు సేవలను పరిశీలించారు, ప్రధానంగా జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎస్ఐఆర్' (సార్) సర్వే జరుగుతున్న తీరుపై ఆయన అధికారులకు కీలక సూచనలు చేశారు, సర్వే పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు

**తహసిల్దార్‌తో కీలక భేటీ**

మండలంలోని తాజా పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై తహసిల్దార్ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు, కార్యాలయ నిర్వహణ, రికార్డుల నమోదు వంటి అంశాల గురించి ఆయన ఆరా తీశారు, అనంతరం చర్ల డిప్యూటీ కలెక్టర్ మురళితో సమావేశమైన



జాయింట్ కలెక్టర్, విధి నిర్వహణలో అనుసరించాల్సిన మెళకువలు, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో అధికారులు పాటించాల్సిన బాధ్యతల గురించి దిశానిర్దేశం చేశారు,
ఈ పర్యటనలో స్థానిక అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు, పరిపాలనాపరంగా వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# కన్నతల్లిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు

- దర్యాప్తు అధికారి (ఐఓ) అల్లాదుర్గ్ సీఐ రేణుక ను అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

మెదక్ /టేక్మాల్ జూలై 8 విజన్ ఆంధ్ర: జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధించిన జిల్లా న్యాయస్థానం శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు,కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.5,000/- జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే, టేక్మాల్ మండలం ఎల్లుగొండ గ్రామానికి చెందిన మోహన్ గారి సుదర్శన్ మద్యానికి బానిసై తరచూ తన భార్యను వేధించేవాడు. దీంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం సుదర్శన్ తన తల్లి సత్యమ్మ వద్దకు వెళ్లి డబ్బులు కావాలని మద్యం మత్తులో తరచూ గొడవపడుతూ,దుర్భాషలాడుతూ, దాడులకు పాల్పడేవాడు. అలాగే తన భార్యను తిరిగి తీసుకురావాలని తల్లితో తరచూ వివాదానికి దిగేవాడు.ఈ క్రమంలో 08-11-2025 అర్ధరాత్రి మద్యం మత్తులో తల్లితో మరోసారి గొడవపడి, కర్రతో ఆమె తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన సత్యమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి (ఐఓ) అల్లాదుర్గ్ సీఐ రేణుక శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాధారాలు సేకరించి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు.కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడు మోహన్ గారి సుదర్శన్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతమైన వాదనలు వినిపించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ కృష్ణ సమన్వయంతో పనిచేశారు.ఈ కేసులో తక్కువ సమయంలో దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు లైజన్ అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

## - ముఖ్యమంత్రిగా ఆయన సేవలు చిరస్మరణీయం

## - గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి



గజ్వేల్, 08 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : దివంగత వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం కాగా, ఆయన జన్మదినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో వైయస్సార్ జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఇచ్చిన స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా పంట రుణమాఫీ, జలయజ్ఞం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదల ఇళ్లకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పంపిణీ, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డుల మంజూరి తదితర పథకాలతో పాటు రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయడం, సన్న ధాన్యానికి రూ 500 బోనస్, ఎరువులు బ్లాక్ మార్కెట్ తరలకుండా ప్రత్యేక యాప్ తో సాగుకు సరిపడా పంపిణీ తదితర అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కబెడుతూనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామకాలు, ఆరోగ్యశ్రీతో రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లో తీర్చి దిద్దు తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ నాయకులు నాయిని యాదగిరి, గజ్వేల్ మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, కౌన్సిలర్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి శివలక్ష్మి, సర్పంచులు గోపాల్, చెన్నారెడ్డి, కరుణాకర్, గుంటుకు శ్రీనివాస్, నక్క రాములు, కరుణాకర్ రెడ్డి, అక్కారం యాదగిరి, జంగం రమేష్ గౌడ్, సమీర్, అజ్గర్, అజీజ్, సాయిలు, మల్లేశం, ప్రశాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్మరణీయుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి

కొత్తకోట జులై 8 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: నిరుపేదల ఆశాజ్యోతి పేదల గుండెల్లో చిరస్మనీయుడు దివంగత మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైస్.రాజశేఖర్ రెడ్డి అని మార్కెట్ యార్డ్ చైర్మన్ పి ప్రశాంత్ అన్నారు. బుధవారం డాక్టర్ వైస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను కొత్తకోట మునిసిపాలిటీలో బైపాస్ రోడ్డు దగ్గర రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు పూలమాలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన హయాంలో వృద్ధులకు పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్య శ్రీ 108 అంబులెన్స్ సౌకర్యం పేద విద్యార్థులకు ఫీజు రిమెంబర్స్ మెంట్ జలయజ్ఞం పేరుతో బీడు భూములను సస్యశ్యామలం చేశారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. కృష్ణారెడ్డి, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు దేశి పెంటన్న యాదవ్ , కౌన్సిలర్లు, ఎన్ జే బోయెజ్, సంజీవుడు, భీమా చంద్రకాంత్, మురళి యాదవ్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, సలీం ఖాన్, సుభాష్, నరేందర్ సాగర్, సందా వెంకటేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి : బండ పర్వతాలు

తెలకపల్లి, జులై 8(విజన్ఆంధ్ర) నాగర్ కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలకపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పర్వతాలు అన్నారు బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,అదేవిధంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ల సహకారంతో నాగర్ కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు ఇందులో భాగంగానే రూపాయలు 12 కోట్ల వ్యయంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అధునాతన అంగులతో నూతన టీ జి ఎస్ ఆర్ టి సి బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు అత్యాధునిక బస్ స్టేషన్ ద్వారా ప్రయాణికులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు

## కీ. శె. చిగురంబట్ల లింగమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

మక్తల్ జులై 8 విజన్ ఆంధ్ర : కీ. శె..చిగురంబట్ల లింగమ్మ ( ఎదిరే ) జ్ఞాపకార్థం శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం నందు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం చిగురుంభట్ల వారి కుటుంబ సభ్యుల సహకారంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 500 వందల మందికి అన్నదానం వితరణ చేయడం జరిగింది. అలాగే రెడ్డి నగర్ లో గల వారి స్వగృహం నందు బీదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం గాంధీ చౌక్ నందు సుమారు 150 మంది టిఫిన్ ఉగ్గాని,బజ్జి పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. కీ. శె.చిగురంబట్ల లింగమ్మ షోడష దినకర్మ రోజున వారి జ్ఞాపకార్థం పై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, సెక్రెటరీ కొత్త ఆంజనేయులు, చిగురంభట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బందు మిత్రులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## జూదం ఆడుతున్న ఆరుగురు అరెస్టు...

పాపన్నపేట విజన్ ఆంధ్ర, జూలై 08 : మండల పరిధి నార్సింగి శివారులోని సేవాలాల్ ఆలయ సమీపంలో జూదం ఆడుతున్న ఆరుగురిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం వివరాలు....మండల పరిధి నార్సింగి శివారులోని సేవాలాల్ ఆలయ సమీపంలో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా జూదం ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.5,450నగదు, ఆరు ఫోన్లు, ఐదు బైక్ లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వ్యవసాయ రంగంలో విశిష్ట సేవలకు డాక్టరేట్ అందుకున్న కూకట్ పల్లి వాసి సయ్యద్ షఫీ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 09: కూకట్ పల్లి కి చెందిన ~ాాజు=~ా+=× ×చీచీూాూ×చీూ చైర్మన్ & ఫౌండర్ సయ్యద్ షఫీ వ్యవసాయ రంగంలో గత 15 సంవత్సరాలుగా అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ, న్యూజెర్సీ వారు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. బయో ఫెర్టిలైజర్లు, ఆర్గానిక్ పెస్టిసైడ్స్ ఉత్పత్తుల తయారీ, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా, సాంకేతిక సలహాలు మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేస్తూ వేలాది మంది రైతుల విశ్వాసాన్ని సంపాదించిన సయ్యద్ షఫీ సేవలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. ఈ డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమం పాండిచ్చేరిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ షఫీకి స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రైతులు మరియు పలువురు ప్రముఖులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### ఈ అవకాశం ఆగస్టు 7 వరకు ఉందని వెల్లడించిన ప్రిన్సిపాల్

బాన్సువాడ జులై 8 (విజన్ ఆంధ్ర ). బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో డిగ్రీ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్.ఐ. గంగాధర్, కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్రావు ఒక సంయుక్త ప్రకటన లో బుధవారం తెలిపారు. బి ఏ, బీకాం, బీఎస్సీ.కోర్సుల లో నచ్చిన సబ్జెక్టు లను ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎస్ఆర్ఎన్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ద్వారా వందలాది మంది ఏటా విద్యార్థి నీ విద్యార్థులు డిగ్రీ పట్టాను పొందుతున్నట్లు తెలిపారు. వివరాలను యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో సంప్రదించాలని సూచించారు. సబ్జెక్టులు ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు ఆగస్టు 7వ తేదీ వరకు అవకాశం ఉందని వెల్లడించారు.

### మల్దకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో

## 22 అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు 434 మంది పోటీ

### - సీడీపీఓ- ఆకాశ దీప్తి



మల్దకల్ జూలై 08 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉత్తర్వుల మేరకు, మల్దకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ ముగిసిందని ప్రాజెక్ట్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆకాశ దీప్తి తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ ద్వారా ఈ దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె పేర్కొన్నారు. మల్దకల్ ప్రాజెక్ట్ పరిధిలో మొత్తం 22 ఖాళీలు ఉండగా, వీటికి రికార్డు స్థాయిలో 434 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో పోస్టుకు సగటున 19 మందికి పైగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మొత్తం 4 సహాయకురాలి (ఆయా) ఖాళీలు ఉండగా, వీటికి 19 మంది అర్హులైన స్థానిక మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలిస్తామని సీడీపీఓ తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాలు, మెరిట్ ఆధారంగానే అర్హులైన స్థానిక మహిళా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆకాశ దీప్తి స్పష్టం చేశారు.



## వై.ఎస్.ఆర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 09: పేదల పెన్నిధి, అభివృద్ధి ప్రదాత, జన హృదయాల్లో చెరగని ముద్రవేసి దివికెగిసిన ప్రియతమ నేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో వై.ఎస్.ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, రచ్చబండ లాంటి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రతి పేదవాడి గుండెలో ఆయన బ్రతికే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, మల్లేష్, అంజయ్య యాదవ్, ఖాజా, నాగేష్ గౌడ్, రవీందర్, ఖలీమ్, శివ, నాగరాజు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ముల్లంపల్లిలో స్పీడ్ బ్రేకర్‌కు రంగులు వేసిన యువత

### - ప్రమాదాల నివారణకు స్వచ్ఛంద చర్య

(విజన్ ఆంధ్ర) జూలై 9 :ముల్లంపల్లి మండల కేంద్రంలోని కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్ రోడ్డుతో ఒకే రంగులో ఉండటంతో వాహనదారులకు అది స్పష్టంగా కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యను గుర్తించిన స్థానిక యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, నిన్న రాత్రి స్పీడ్ బ్రేకర్‌కు నలుపు--పసుపు (బ్లాక్ ఉ ఎల్లో) రంగులు వేసి స్పష్టంగా కనిపించేలా చేశారు. దీంతో వాహనదారులు దూరం నుంచే స్పీడ్ బ్రేకర్‌ను గుర్తించి వేగాన్ని నియంత్రించుకునే అవకాశం ఏర్పడింది. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ, ప్రజల భద్రత దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, గ్రామాభివృద్ధి మరియు రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్థానికులు యువత చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## స్నేహితుడు సావుల సుధాకర్ మృతికి తోటి స్నేహితుల కన్నీటి వీడ్కోలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రెండవ వార్డు పోచమ్మవాడకు చెందిన సావుల సుధాకర్ వయస్సు (47) మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రి తరలించే లోపు మృతి చెందాడు. ఈ సందర్భంగా 93 -94 బ్యాచ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన బాల్యమిత్రుడు సుధాకర్ చనిపోవడంతో తోటి స్నేహితులు బుధవారం రోజున ఘనంగా నివాళులు అర్పించారు. తోటి స్నేహితుని అంతిమయాత్రలో పాల్గొని స్నేహితుని మృతితో కన్నీళ్ళ పర్యంతమయ్యారు. బాల్య మిత్రునికి బాల్య స్నేహితులు కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం మాట్లాడుతూ చిన్ననాటి నుండి చదువులో క్రీడ రంగంలో వాలీబాల్ క్యారం కబడ్డీ ఆటలలో ముందుండేవాడని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితుడు దూరం కావడం అనేది జీవితంలో ఎప్పటికీ తీరనిలోటని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని ఉన్నట్టుండి ఆగిన నీ గుండెచప్పుడు ఈరోజు కంటి చుక్కై మిగిలిందని తన స్నేహితుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. సుధాకర్ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామన్నారు.



సుధాకర్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి వార్డు కౌన్సిలర్ బూరుగులత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తన స్నేహితులు మహ్మద్ ఖుద్రత్ అలీ,మహేశ్వరచారి, యాస శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీధర్,బొద్దుల శ్రీనివాస్, మ్యాన గోపి, చింతకింది తిరుపతి, మునిగే సంపత్, గుండవరం శివశంకర్, రంగు సంపత్, బోయిని సమ్మరాజు, కాశపాక సంపత్, వడ్డేపల్లి జ్యోతి, వెన్న లక్ష్మిరాజు, మంద రమేష్, బత్తుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### - దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 09:ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉషముల్లపూడి కమాన్ నుంచి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారిపై చేపడుతున్న 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మార్గంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచనల మేరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. రహదారికి అడ్డుగా ఉన్న బండరాళ్లు, చెట్ల కొమ్మలు, విద్యుత్ స్తంభాల తొలగింపు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను



ఆదేశించారు. ఈ రోడ్డు పూర్తయితే ఆల్విన్ కాలనీ, శంషిగూడ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గి, మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలన చిరస్మరణీయం

### - ఫతేనగర్‌లో ఘనంగా జయంతి వేడుకలు"



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 09:మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఫతేనగర్ 260వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ ఆదేశాల మేరకు, డివిజన్ అధ్యక్షుడు కుక్కల క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రోటోకాల్ కమిటీ సభ్యుడు సూరజ్ తివారీ, మాజీ కార్పొరేటర్ కె. రాజు ముదిరాజ్, ఎంసీ డైరెక్టర్ ఎజాజ్ రాము, మాజీ కౌన్సిలర్ గంధం చంద్రశేఖర్, అశోక్ చారి, నర్సింగ్ రావు, చిటకోరు నరేందర్, ఫతేనగర్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి తదితరులు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

-కేజీ నుంచి పీజీ వరకు తరగతుల బహిష్కరణకు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు
-ప్రభుత్వ విద్యను కాపాడాలని డిమాండ్
-ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి
-స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి
-ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి
-జగద్గిరిగుట్టలో ఏఐఎస్ఎఫ్ నాయకుల పిలుపు
-విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి



జగద్గిరిగుట్ట, జూలై 8 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జూలై 10న కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ప్రకటించింది. బంద్‌ను విజయవంతం చేసేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు సహకరించాలని కోరింది. ఈ నేపథ్యంలో జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరతతో పాటు మౌలిక వసతుల లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. హాస్టళ్లలో సరైన వసతులు లేకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ పెరగడం ఆందోళనకరమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. మహిళా విద్యార్థుల భద్రతకు ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ--2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, ప్రవీణ్, ప్రశాంత్, విజయ్, వెంకటేష్, అహ్మద్ పాల్గొన్నారు.



## సోషల్ మీడియా సమాజంపై ప్రభావంపై సెమినార్లో పాల్గొని ప్రాసంగించిన మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి.

బూర్గంపాడు మండల ప్రతినిధి జులై 8( విజన్ ఆంధ్ర) : భద్రాచలం టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సెమినార్ లో మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సమాజంపై చూపుతున్న ప్రభావం, సమాచార ప్రసారంలో వేగం, తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్, బాధ్యతాయుత జర్నలిజం,

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి వ్యక్తి జీవితంలో భాగంగా మారిన నేపథ్యంలో, దాని సానుకూల, ప్రతికూల ప్రభావాలు, ప్రజల్లో మీడియా విజ్ఞానం పెంపు, ఫేక్ న్యూస్‌ను గుర్తించే విధానాలు, బాధ్యతాయుత సమాచార వినియోగం, జర్నలిస్టుల పాత్ర, డిజిటల్ మీడియా భవిష్యత్తు వంటి సమకాలీన అంశాలపై అయన వెల్లడించారు.

## మున్నూరు కాపుల సంక్షేమమే నా ధ్యేయం - నాయిని యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు

గజ్వేల్, 08 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ నాయకుడు నాయిని యాదగిరి. ఈ సందర్భంగా నాయిని యాదగిరి మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజానికి మరియు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి, ఇంతటి బాధ్యతాయుతమైన రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన పెద్దలకు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు కులబంధువుల హక్కుల సాధన కోసం, వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక వృద్ధి కోసం నా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. సమాజంలో వెనుకబడిన మున్నూరు కాపు యువతకు విద్యా, ఉపాధి రంగాలలో సరైన అవకాశాలు లభించేలా సంఘం తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. గజ్వేల్ ప్రాంతానికి చెందిన వ్యక్తినైన నాకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక కులబంధువుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ మొదటి వరుసలో ఉంటానన్నారు. తనకు దక్కిన ఈ పదవి మున్నూరు కాపు సమాజానికి సేవ చేయడానికి లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని, అందరి సహకారంతో సంఘ కీర్తిని మరింత ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

## లచ్చయ్య దొర కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల

దమ్మపేట విజన్ ఆంధ్ర జులై 08: దమ్మపేట మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు అడపా లచ్చయ్య దొర కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం పరామర్శించారు. ఇటీవల లచ్చయ్య దొర తల్లి అడపా పుష్పవతి మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి, వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ పుష్పవతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పి, పుష్పవతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు దమ్మపేట, అశ్వారావుపేట మండలాలకు చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలి

-శామీర్‌పేటలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

-యాప్ ద్వారా ఇప్పటివరకు 3,598 బుకింగ్‌లు.. 753 మెట్రిక్ టన్నుల ఎరువుల పంపిణీ

-వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష.. రైతులతో కలెక్టర్ ముఖాముఖి



కుత్బుల్లాపూర్, జూలై 8 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ (ఖీఖీఖీ)' ఆన్‌లైన్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో అమలవుతున్న ఈ విధానం సక్రమంగా కొనసాగుతున్నదా అనే అంశంపై శామీర్‌పేటలోని షేక్ చాంద్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా రైతులు ఎరువులను ఎలా బుక్ చేసుకోవాలి, నమోదు ప్రక్రియ ఎలా జరుగుతోంది, పంపిణీ విధానం ఎలా అమలవుతోంది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకుని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు ఇకపై ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే ఎరువులను కొనుగోలు చేయాలని, అందుకు ముందు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. డిజిటల్ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఈ యాప్ ద్వారా 3,598 మంది రైతులు ఎరువులను బుక్ చేసుకోగా, వారికి 753 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. పైలెట్ ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు. తనిఖీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్, మండలంలోని ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# అధ్యాపకులను నియమించాలి...

బోధన్, జులై 08(విజన్ ఆంధ్ర) : బిఆర్ఎస్వి, బీవీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫాకల్టీ లెక్చరర్స్ నియమించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు వడ్ల సతీష్ చారి, సిరివెను సంతోష్ లు మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్ లో ఇంగ్లీష్, జనరల్ ఫౌండేషన్ కోర్స్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సబ్జెక్ట్స్ బోధించడానికి రెండు సంవత్సరాలనుండి సంబంధిత అధ్యాపకులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవ్వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాలలో వృత్తి విద్య కోర్స్ చదవడానికి 18-20 వేల వరకు ఖర్చు అవ్వుతుందని,అలాగే ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల అవ్వక ఫీజ్ కడితే గాని టిసి, మెమోలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బోధించడానికి అధ్యాపకులు లేరని విద్యార్థి సంఘ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలోని కొన్ని జూనియర్ కళాశాలలో



కనీసం 100 మంది విద్యార్థులు లేకున్నా అక్కడ ఉపాధ్యాయులు ఉండడం మరి బోధన్ లో ఒకేషనల్ కోర్స్ చదువుతున్న విద్యార్థులు 345 మంది ఉన్న అధ్యాపకులు లేకపోవడం జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి పనితీరుని తెలియజేస్తుందని ఏద్దేవా చేసారు. వారం రోజులలో ఫ్యాకల్టీని నియమించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు...

భూపాలపల్లి జిల్లా జులై 08 (విజన్ ఆంధ్ర ) టేకుమట్ల మండలంలోని మానేరు వాగు నుండి రెండు రోజుల క్రితం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలను, జేసీబీ వాహనాలను బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది. అట్టి వాహనాలను మండల తహసీల్దార్ మరియు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్, టేకుమట్ల సబ్ ఇన్స్పెక్టర్ గారికి అప్పగించి కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

కానీ సంబంధిత ఎంమార్వో, సీఐ, ఎస్ఐ లు అట్టి వాహనాలను వదిలిపెట్టడం జరిగింది.

ప్రజా సంపదను కొల్లగొట్టే వారికీ అధికారులు అండగా ఉండటాని నిరసిస్తూ వారి పై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా టేకుమట్ల - రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్య గల చలివాగు పై బ్రిడ్జి ప్రొటెక్షన్ వర్క్ నాసిరకం మెటీరియల్ వాడుతున్న నేపథ్యంలో బ్రిడ్జికి ముప్పు వాట్టిలే ప్రమాదం ఉందని, నాణ్యమైన మెటీరియల్ వాడి బ్రిడ్జి యొక్క



నిర్మాణ పనులు చేపట్టాలని, అదే విదంగా పాత బ్రిడ్జి యొక్క స్టీల్ కూడా సదరు కాంట్రాక్టర్ అమ్ముకోవడం జరిగింది కావున ఇట్టి మెటీరియల్ యొక్క నగదు రికవరీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందజేసిన టేకుమట్ల మండలం బిఆర్ఎస్ నాయకులు సట్ల రవి గౌడ్, ఆకునూరి తిరుపతి, ఆది రఘు, బందెల నరేష్, కొండ్ర ఓదెలు, విజేందర్ రెడ్డి,గువ్వాడి లక్ష్మణ్, మరియు భూపాలపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి జిల్లా నాయకులు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...

## రోడ్డంతా బురదమయం



వాజేడు,జూలై8(విజన్ ఆంధ్ర): చింతూరు పంచాయతీలోని ఆర్లగూడెం-లింగపేట గ్రామాలలో రోడ్డు వరి నాటు పెట్టడానికి ఏమీ తక్కువ లేదు అనేటట్లు ఉంది అక్కడ పరిస్థితి. ఆర్లగూడెం నుండి లింగపేట వరకు నూతన తారు రోడ్డు పనులు చేపట్టడంతో కాంట్రాక్టర్ ఉన్న రోడ్డును తవ్వి నూతన రోడ్డు నిర్మించడంలో నెలలుగా నిర్లక్ష్యం వహిస్తున్నాడు. కొండ నాలుకకు.. మందు పెడితే.. ఉన్న నాలుక ఊడింది అన్న సామెతల ఉంది కాంట్రాక్టర్ పనితీరు. ఉన్న రోడ్డుని తవ్వడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు బురదమయం అయింది. ఈ రోడ్డులో ప్రయాణించేందుకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. ఈ రోడ్లో ప్రయాణించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ మోస్తారు వర్షానికి కూడా గ్రామాల్లో రోడ్లన్నీ బురదమయంగా మారిన వైనం. వాహనాలు నడపాలంటే ఇబ్బంది ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుంతలమయంగా మారాయి. చిన్న వాన వస్తే చిత్తడే. దీనికి కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గుంతల్లో వర్షం నీరు నిలవడం రోడ్డు అంతా బురదమయం అవుతుందని అంటున్నారు. ఆ సమయంలో ప్రయాణించాలంటే నరక ప్రాయంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, వెంటనే రోడ్డు నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# సర్ ప్రక్రియపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఐటీడీఏ పీఓ మంద మకరందం

బోథ్. జూలై 8. (విజన్ ఆంధ్ర) ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందం సూచించారు. బోథ్ నియోజకవర్గంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియపై బుధవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. డోర్-టు-డోర్ సర్వే ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని, సర్టిఫికెట్ల వివరాలను, ఫారాల సమర్పణ, స్థితిగతులను నిశితంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా రూపొందించడమే ఈ ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. అధికారులు, బీఎల్ఓలు బాధ్యతాయుతంగా పనిచేసి నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. డోర్-టు-డోర్ వెరిఫికేషన్, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటినీ తప్పనిసరిగా సందర్శించి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలోనే స్వయంగా ధృవీకరించుకోవాలని సూచించారు. ఏ ఒక్క ఇల్లు కూడా సర్వే పరిధి నుంచి తప్పిపోకూడదని అన్నారు. సర్టిఫికెట్ల నమోదు, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సేకరిస్తున్న సర్ సర్టిఫికెట్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ రికార్డులలో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఇందులో ఎలాంటి తప్పులు దొర్లడానికి వీల్లేదని మార్పులు చేర్పుల పరిశీలన, ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారి పేర్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం తొలగించాలని, అర్హులైన కొత్త ఓటర్లను (18 ఏళ్లు నిండిన వారు) చేర్చేందుకు ఫారం-6 ను సేకరించాలని సూచించారు. సాంకేతిక సమన్వయం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఓటర్లు సమర్పించే ఎన్యుమరేషన్ ఫారాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, తుది జాబితా రూపకల్పనకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో బోథ్ నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మరియు మండలాల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి భరోసా: ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, జూలై 08 (విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాం అని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 50 మంది లబ్ధిదారులకు రూ. 21.79 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద, అర్హులైన కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజఆగిరెడ్డి, మూడవత్ కృష్ణ నాయక్, దావల్గారి గోపాల్ రెడ్డి, నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, నాయకులు మాణిక్యం, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, బేగరి విజయ్, ఖదీర్ హుస్సేన్, అజీజ్ (లియాఖత్), శశిధర్ గౌడ్, అబ్దుల్ గని హరీష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

## - ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పాపన్నపేట,

విజన్ ఆంధ్ర, పాపన్నపేట,జూలై 08 :మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో బుధవారం పాపన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలు, వ్యాపారస్తులు మరియు యువతకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ముఖ్యమైన జాగ్రత్తలు:నకిలీ లింకులు ఢ క్యూఆర్ కోడ్‌లు: పార్ట్ టైమ్ ఉద్యోగాలు, లాటరీలు, తక్కువ ధరకే వస్తువులు వస్తాయంటూ మొబైల్ ఫోన్లకు వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లను (క్ష= జశీ�ంవం) స్కాన్ చేయవద్దని చౌరస్తాలోని వ్యాపారులను హెచ్చరించారు.ఓటీపీలు, పిన్ నంబర్లు గోప్యత: బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ సిబ్బంది పేరుతో ఫోన్లు చేసి అడిగినప్పటికీ.. మీ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ూ్ు) లేదా యూపీఐ పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు.లోన్ యాప్‌ల ఉచ్చు: సామాజిక మాధ్యమాలలో తక్కువ వడ్డీకే సులభంగా రుణాలు ఇస్తామనే నకిలీ లోన్ యాప్‌లను నమ్మి డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వాటికి మీ ఫోన్ గ్యాలరీ, కాంటాక్ట్ లిస్టు అనుమతులు ఇవ్వకూడదని తెలిపారు.సోషల్ మీడియాలో అపరిచితులు: ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, వ్యక్తిగత ఫోటోలను షేర్ చేసి ఇబ్బందుల్లో పడవద్దని యువతకు హితవు పలికారు.మహిళల రక్షణకు 'టీ-సేఫ్': మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'టీ-సేఫ్' (ు-ూaువ) అప్లికేషన్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేయండి:ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఆలస్యం చేయకుండా మొదటి 24 గంటల (గోల్డెన్ అవర్) లోపు 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేయాలని ఎస్సై సూచించారు. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బును నిందితుల ఖాతాల్లో హోల్డ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. బాధితులు నేరుగా ఞఞఞ.ఎఎవతీఠతీఱఎవ.గ్రశీఙ.ఱఅ పోర్టల్‌లో లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో, లేదంటే డయల్ 100 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు, యువకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ఆర్

## - ఏన్కూరులో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి

ఏన్కూరు, జూలై 8(విజన్ ఆంధ్ర): దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఏన్కూరులోని ప్రధాన కూడలిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా వైయస్సార్ పని చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. వైఎస్ హయాంలోనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, నాయకులు మేడ ధర్మారావు, భూక్య లాలు నాయక్, భూక్య చందులాల్, గాలిబ్ సాహెబ్, ముక్తి వెంకటేశ్వర్లు, మాలోత్ నరసింహారావు, పూర్ణకంటి మైసరావు, గుగ్గం రవి, పఠాన్ మజీద్ ఖాన్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, దనసరి నవీన్, చందమామ నరసింహారావు, ఆది నరసింహారావు, భూపతి వెంకటేష్, అజ్మీర సురేష్, పెద్దబాబు, నిమ్మల నరేందర్, షేక్ నన్నే ఖాన్, పంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.